VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

204509

సంపుటి 24 సంచిక 140 | విజయవాడ 26-8-74 సోమవారం | 4 పేజీలు 18 పైసలు

చక్కెర పరిశ్రమ జాతీయకరణ

నేడే ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

"వంటదార పరిశ్రమ దర్యాప్తు కమిషన్ వివేదికపై రేపు పార్లమెంటు ఉభయ సభల్లో ప్రభుత్వం ప్రకటన చేస్తుంది. వివేదికను కూడా పార్లమెంటులో ప్రవేశపెడతాడు.

తిరిగి శ్రీ యస్. బి. కోల్పే ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 25

1974-75 సంవత్సరానికి భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీ ఎస్. బి. కోల్పే తిరిగి ఎన్నికయ్యారు.

ఇవి లోకం

ఆయన జస్టిస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలోకీ, దాంట్లోంచి స్వతంత్రపార్టీలోకీ, దాంట్లోంచి తిరిగి కాంగ్రెస్‌లోకీ వచ్చారు. ఆయన సోషలిజం వైపుగా పురోగమిస్తున్నారనే చెప్పొచ్చు.

ఢిల్లీలో కమ్యూనిస్టు ప్రదర్శకుల అరెస్టు

రైల్వేవాగన్ల విడుదలకై ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఖాళీవనర వరకులతో నిండివున్న రైల్వే వ్యాగన్ల విలిపివేతకు నిరసనగా ఢిల్లీ పాతపట్నం మధ్యలో అజ్మీర్ గేటువద్ద వందలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రదర్శనచేయగా 125 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

దొంగవిల్వాం వెలికితీత ఉద్యమంద్వారా వ్యాపారులు తమ సరుకును రైల్వేవ్యాగన్లలో నింపే కృత్రిమ కరువు సృష్టించారు.

ప్రదర్శకులు పెద్దపెట్టున నినాదాలిస్తూ వ్యాగన్ల నిల్వలున్నచోటికి వెళ్ళారు. దొంగ నిల్వాం గిడ్డంగులుగా రైల్వే వ్యాగన్లు ఉపయోగపడుతున్నాయనీ వెంటనే వ్యాగన్లను విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

శాంతికి భంగకరంగా ప్రవర్తించారన్న ఆరోపణతో సెక్షన్ 107/151 క్రింద కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టుచేశారు.

36 గంటల్లోగా వ్యాగన్లు అన్‌లోడ్ చేసి కంట్రోలుధరకు ప్రజలందరికీ ఆ సరకులు అమ్మాలని కమ్యూనిస్టుపార్టీ అల్టిమేటమ్ యిచ్చింది. కృత్రిమకొరతవల్ల ధరలు బాగా పెరిగిన తర్వాతఅమ్ముకొనవచ్చునన్న ఉద్దేశంతోనే వ్యాపారులు దెలివరీ తీసుకోవడంలేదని చెప్పింది.

అల్టిమేటమ్ ఇచ్చినవుడు కృష్ణన్‌లో 661 వ్యాగన్లున్నాయి. దాదాపు బాంబిటివి అధికారులు పోలీసుతగా ఇవ్వడు 84 వ్యాగన్లు మిగిలాయి. వీటిని కూడా అన్‌లోడ్ చేయించమన్నామని కమ్యూనిస్టుపార్టీ ప్రతివిది చెప్పారు.

వచ్చేవారం పెద్ద గోడౌన్లు దొంగవిల్వాలపై కమ్యూనిస్టుపార్టీ దాడులు జరిపి కంట్రోలు ధరలకు అత్యవసర సరకులను ప్రజలకు అమ్ముతుంది.

మంత్రుల ఇళ్ళవద్ద ప్రదర్శన

రైల్వేమంత్రి శ్రీ మిశ్రా, హోంమంత్రి శ్రీ దీక్షిత్‌ల నివాస గృహాలముందు ఉదయం ప్రదర్శన జరిపిన 200 మంది జనసంఘ్ కార్యకర్తలను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

ఉత్తర వియత్నాం ప్రధాని సానుభూతి

హనోయ్, ఆగస్టు 24

భారతదేశంలో యిటీవల అవేకరాష్ట్రాల్లో వరదల మూలంగా కలిగిన నష్టంపట్ల ఉత్తర వియత్నాం ప్రధాన మంత్రి ఫామ్ వాన్‌డాంగ్ ఆందోళన వ్యక్తం చేశాడు.

అధిక ధరలకు నిరసనగా దేశవ్యాపిత ఆందోళనలో భాగంగా ఈనెల 21 న గుంటూరు గాంధీపార్కులో కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న శ్రీ చండ రాజేశ్వరరావు.

3 కోట్ల టన్నుల గోధుమ ఉత్పత్తి

రాబీసీజన్ లక్ష్యం కావాలని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

లూధియానా, ఆగస్టు 25

వచ్చే రాబీ సీజన్‌లో 3 కోట్ల టన్నుల గోధుమల ఉత్పత్తి చెయ్యాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించారు.

ఆ లక్ష్య సాధనలో, మానవతావనరుల లాభాలను గరిష్ట స్థాయికి తీసుకెళ్ళేందుకై అందుకు వంతందించిన ప్రణాళికం యావన్మందీ కృషి చెయ్యాలని ఆయన చెప్పారు.

ఇక్కడ ఏర్పాటు చెయ్యబడిన అఖిల భారత గోధుమ వర్క్‌షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా, సుబ్రహ్మణ్యం వంపిన వ్రాత మూలకమైన ప్రారంభోపన్యాసాన్ని భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టరు జనరల్ డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ తదిని వినిపించారు. పెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ప్రతి రాష్ట్రంలోను ఎక్స్‌టెన్షన్ అధికారులతో సహా, గోధుమ పండలను అభివృద్ధి పరచేందుకు కృషి చేసే శాస్త్రవేత్తలందరూ, ప్రతి సమితికీ వెళ్ళి, గోధుమ అధిక సాగుబడికి వంతందించిన ప్రదర్శనలు నిర్వహించాలనీ, ఎక్కువ మంది అధిక ఉత్పత్తి కార్యకలాపాల్లో పాల్గొనేటట్లు కృషిచెయ్యాలనీ, వెంటవెంటనే కలుపుమొక్కలుతీసి, తగు విధంగా ఎరువులువేయడం, తెగుళ్లురాకుండా పకాలంలో మందులు వేయవలసిన అవశ్యకతను తెలియచెయ్యవలసిందిగా ఆయన ఆ ప్రసంగంలో సూచనలు యిచ్చారు.

హరిజన పాలేరుపై దారుణ చిత్రహింసలు

వడ్డీల పేరుతో రక్తమాంసాలు పీలుస్తున్న పడమర విప్పురు భూస్వాముల ఘాతుకం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 25

పశ్చిమ గోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా పడమర విప్పురు గ్రామంలో దాని యోహాను అనే హరిజనుని, గడేసుల రామారావు, బాయిపెట్టి రామారావు, రాగి సుబ్బారావు అనే భూస్వాములు అతిదారుణంగా, అమానుషంగా చిత్రహింసలు పెట్టిన ఘటన తెలియ వచ్చింది.

ఈ గ్రామంలోని భూస్వాములు వడ్డీలకు వడ్డీలు పెంచి హరిజనులరక్తం పీలుస్తూ వారిని సర్వనాశనం చేస్తూ, భయకంపితుల్ని చేస్తున్న అతిహేయమైన పద్ధతులు కూడా యీ ఘటన సందర్భంగా వెలుగులోకి వచ్చాయి.

ఏదో వస్తువు పోయిందనే నెపంతో పాలేరుగా వుంటున్న దాని ఏసోబును యీ నెల 17 వ తేదీ ఉదయం 6 గంటలమంటి సాయంత్రం వరకు గదిలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టారు. రెండుచేతులు, కాళ్ళు లాళ్ళతోకట్టి కట్టుపోశారు. కాళ్ళ, చేతుల బొటనవ్రేళ్ళ గోళ్ళు ఎట్కాడుతో లాగివేసి, రొడిలంపిద అనేకచోట్ల పొక్కాయి. కంకరలో కర్రతో పొడిచారు. ఎడమకాలుమీద పుండ్లుపడేట్లు, వీపుమీద పందులేపందా వాతలుపడేలాగా విపరీతంగా కొట్టారు. దోక్కల్లో పొడిచారు. రాయిమీద కాలుపెట్టి రాయితో కొట్టారు.

గడేసుల రామారావు మరో పాలేరైన దర్శిదాపనేలతో యోహానుతండ్రి దాని పోతురాజును కట్టిపడేసి స్పృహతప్పి, పడివున్న యోహానును తండ్రికి అప్పగించారు.

మరుసటిరోజు స్పృహాలక్ష ప్రమాద పరిస్థితి ఏర్పడగా గణపవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తుండగా బాయిపెట్టి శేషగిరిరావు (రామారావు ఏర్పాటు చేసినవ్యక్తి) వచ్చి పెంటపాడు ప్రైవేటు డాక్టరు శ్రీహరిరావు ఆస్పత్రిలో చేర్పించి చెట్టుమీదనుండి పడినట్లు చెప్పాడు.

పై సంగతి తెల్సుకున్న గణపవరం సబ్‌యిన్‌స్పెక్టరు పెంటపాడు హాస్పిటలుకు వచ్చి దెబ్బలుతిన్న యోహానుని తణుకు గవర్నమెంటు హాస్పిటలుకు పంపాడు. యీ సంగతి తెల్సుకొని గణేసుల రామారావు తణుకు హాస్పిటలువచ్చి యోహాను తల్లిదండ్రులతో కొంత డబ్బిస్తాను. యింటికి తీసుకొనిరండి. నేను దాగుచేయిస్తాను అన్నాడు. అందుకు వారు నిరాకరించగా డాక్టరుతో మాట్లాడి వెళ్ళిపోయాడు. పాయింట్ కాని కే డాక్టరు యోహానును డిశ్చార్జిచేసి వెళ్ళిపొమ్మన్నాడు.

హాస్పిటలు వరండాపైనుండి తమకు జరిగిన అన్యాయానికి ఏడ్చుకుంటూవుండగా కొంతమంది హరిజనులువచ్చి జరిగినసంగతి తెల్సుకొని జంగారెడ్డిగూడెం మండలంలో ఉన్న పశ్చిమ గోదావరిజిల్లా పోలీసు సూపర్నింటెండెంటుకు హాజరుపెట్టగా వెంటనే ఎలూరు గవర్నమెంటు హాస్పిటల్‌కు

[మిగతా 2 వ పేజీలో]

వరంగల్ పేటలో

వరంగల్, ఆగస్టు 25

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో పెన్న అధిక ధరల వ్యతిరేకంగా 500 మందితో ప్రదర్శన జరిగింది.

బ్లాక్ కమ్యూనిస్టు సమితి, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం: యువజన విద్యార్థి సమాఖ్యల ప్రతినిధులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి ఎల్. వెంకట్రామయ్య, జిల్లా విద్యార్థి సమాఖ్య నాయకులు టి. వెంకట్రాములు. వర్ధన్నపేట బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మహబూబ్ ప్రభృతులు ప్రసంగించారు. సభకు శ్రీ బాదుదేవండ్లి అధ్యక్షత వహించారు. (వి. వి.)

నరసంపేటలో 400 మంది ప్రదర్శన

వరంగల్, ఆగస్టు 25

అధికధరలు, దొంగవిల్వాలకు నిరసనగా నరసంపేటలో 21వ తేదీన 400 మంది ప్రజలు ప్రదర్శన జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యానజరిగినయీప్రదర్శన తర్వాతబహిరంగ సభకుశ్రీ మహమ్మద్ అక్బర్ అధ్యక్షత వహించారు. శ్రీ వీ రా రెడ్డి, శ్రీ మల్లారెడ్డి శ్రీ భద్రయ్య, శ్రీకోటయ్య ప్రసంగించారు. (వి. వి)

వచ్చే నెలలో రాష్ట్ర మంత్రివర విస్తరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ వచ్చేనెల మధ్యవరకూ జరగకపోవచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాలు తెలిసినట్టు యు. ఎన్. ఐ. సభనం.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మతో జర్పించారు.

రేపు ఆయన ప్రధాని శ్రీమతి గాంధీతో మాట్లాడి హైదరాబాద్ బయల్దేరతారు.

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయేందుకు వెంగళరావు ఇక్కడికి వచ్చారు. పెప్టెంబర్ 10 వ తేదీన ఆయన మళ్ళీ ఢిల్లీ వచ్చి మంత్రివర్గ విస్తరణ, ఉపముఖ్యమంత్రి నియామకంపై జర్పిస్తారు.

హైదరాబాద్‌లో సూపర్‌బజార్ ప్రారంభం రేపే

హైదరాబాద్, ఆగస్టు 25

"లక్ష్మి సూపర్ బజార్"కు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మంగళవారం (27 వ తేదీ) ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు.

హైదరాబాద్ సహకార కేంద్ర వాణిజ్య సంఘం నూతన శాఖగావుండే యీ బజార్ మొత్తం రు. 30 లక్షల వాణిజ్యం చేయగలదని అంచనా.

5 వ ప్రణాళికాంతానికి 50 వేల జనాభా ఉన్న ప్రతి జిల్లా ముఖ్యపట్టణంలో ఒక సూపర్‌బజార్ తెరవడం ప్రభుత్వ లక్ష్యమని సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ లక్ష్మారెడ్డి చెప్పారు.

పౌరసరఫరాల సంచాలకులు తయారీ కేంద్రం, భాగ్యనగరం మిల్లు తదితర పరిశ్రమలుకూడా ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు.

పాట్నాలో నకిలీ మందుల కంపెనీ పట్టివేత

పాట్నా, ఆగస్టు 24

పాట్నాలోని బైరటార్ ప్రాంతంలో పోలీసులు నేడు నకిలీమందులు ఉత్పత్తిచేసే ఒక ఫ్యాక్టరీని పట్టుకున్నట్లు సిటీ సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. రహ్మాన్ తెలియజేశారు.

ఆ ఫ్యాక్టరీనుండి సుమారు రు. 50 వేలు విలువచేసే నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

రాజకీయ సమస్యలపై కార్మికవర్గ పోరాటాలు

నిర్వహణ అవశ్యకతపై గోదావరిఖని బొగ్గుగని కార్మికుల సమావేశంలో శ్రీ తమ్మారెడ్డి వివరణ

గోదావరిఖని, ఆగస్టు 25

కార్మికవర్గం ఆర్థిక సమస్యలపైననే కాకుండా పెట్టుబడిదారీ విధానానికు వ్యతిరేకంగా రాజకీయ సమస్యలపై కూడా వర్గ పోరాటాన్ని తీవ్రతరంచేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ విన్న యిక్కడ ఉద్ఘాటించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం "మజ్దూర్ భవన్" నిర్మాణానికి బొగ్గుగని కార్మికులు ప్రథమ వ్యాయంగా నలభై ఎనిమిది వేల రూపాయల నిధాన్ని (రు. 48,000/-) సమర్పిస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీ తమ్మారెడ్డి ప్రసంగించారు.

బొగ్గుగని కార్మిక నాయకులు శ్రీ కొమరయ్య నిధాకంగా సమర్పిస్తున్న డబ్బును డిమాండు డ్రాఫ్టు రూపంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డికి వందల సంఖ్యలో హాజరైన కార్మికుల కరతాళధ్వనులమధ్య అందచేశారు.

ఇల్లెందు, కొత్తగూడెం గని కార్మికులు తమ ప్రథమ వ్యాయము నిధాకంగా రు. 25 వేల డిమాండ్ డ్రాఫ్టును యిటీవల జరిగిన ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నల్లపనిగిరి ప్రసాద్‌కు అందచేశారు.

రాష్ట్రంలోని మొత్తంబొగ్గుగనికార్మికులు రెండులక్షల రూపాయలు సమర్పించడానికి నిర్ణయించిన విధిలో పై మొత్తాలను ప్రథమ

[మిగతా 3 వ పేజీలో]

రాష్ట్రంలో 2200 తెలుగు టైప్‌రైటర్ల అవసరం

హైదరాబాద్, ఆగస్టు 24

వచ్చే ఉగాదినుండి జిల్లా స్థాయిలో తెలుగును అధికార భాషగా అమలుపరచే సమయానికి రాష్ట్రంలో 2200 టైప్‌రైటర్లు అవసరమవుతాయని అధికార భాషాకమిషన్ అధ్యక్షులు శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య నేడిక్కడ తెలిపారు.

ప్రభుత్వం ఇప్పటికి 750 టైప్‌రైటర్లకు ఆర్డర్ చేయగా అందులో 623 ప్రభుత్వానికి అందచేయబడ్డాయని ఆయన తెలిపారు.

రెమింగ్టన్‌రాండ్ కంపెనీ మాత్రమే దేశంలో తెలుగు టైప్‌రైటర్లు ఉత్పత్తి చేస్తున్నదని ఏటా ప్రభుత్వానికి 500 టైప్‌రైటర్లు అందచేయడానికి ఆకంపెనీ అంగీకరించిందని ఆయన విలేకరులతో అన్నారు.

ఒక్కొక్క టైప్‌రైటర్ స్టాండర్డ్ పై జాబితాలవు రు. 1400, పోర్టబుల్‌పైజు విలువ 2750 వుంటుందని శ్రీ గోపాలకృష్ణయ్య చెప్పారు.

అధికార భాషా కమిషన్ ఇప్పటికి 10 జిల్లాల్లో పర్యటించింది. రేపటి నుంచి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అరు రోజుల పాటు పర్యటిస్తుందని తెలిపారు.

గుంటూరులో విద్యార్థి నర్సుల రిలే నిరశన

గుంటూరు, ఆగస్టు 25

గుంటూరు జనరల్ ఆస్పత్రి మెయిన్ గేటుముందు నేటి ఉదయం మండే విద్యార్థి నర్సుల రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

ఈ రోజు ఈ కార్యక్రమంలో వి. క్యామల, జె. సీతాదేవి, వి. దేవకి, పి. హెచ్. జ్యోతి పాల్గొన్నారు.

స్టయిపెండ్ పెంచాలని తదితర కోర్కెలపై ఆగస్టు 15 నుండి నిరవధిక సమ్మె జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

ఈ సమ్మెనట్ల వైద్య ఉద్యోగుల సంఘం గుంటూరు బ్రాంచి సంఘీభావం ప్రకటిస్తూ వారి న్యాయమైన కోర్కెలను వైద్యశాఖ వెంటనే పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని కోరుతూ తీర్మానించింది.

బల్హార్ ఘటనలపై యువజన కాంగ్రెసు అధ్యక్షుని క్షమాపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఇటీవల బల్హార్ రైల్వేస్టేషన్‌లోను, మరికొన్ని ప్రాంతాలలోను జరిగిన ఘటనలలో యువజనకాంగ్రెస్ స్పెషల్ రైలులోని కొందరు ప్రయాణీకులకు సంబంధం వున్నదృష్ట్యా, భారత యువజనకాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ ప్రయారంజన్ ముస్తీ, ఎం.పి. విచారం వ్యక్తంచేసి, అందువల్ల యిబ్బందులకు గురైనవారికి క్షమాపణ తెలియజేశాడు.

ఆ ఘటనలను విపరీతంగా ఉపయోగించుకుని, ఢిల్లీలో ఆగస్టు 9 వ తేదీన జరిగిన యువజన ప్రదర్శనపై ఆరోపణలుచేసే వారి దుర్నీతిని యీ సందర్భంగా ఆయన ఖండించాడు.

దేశం అంతటి నుండి యువజన కాంగ్రెసు ప్రదర్శనలో పాల్గొనేందుకై వచ్చిన యువతీ యువకులు ఢిల్లీ వచ్చిన వెంటనే తిరిగి ఆ బస్సుల్లోనే తమ తమ ప్రదేశాలకు వెళ్ళేటట్లు చాలా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించినట్లు తనకు సమాచారం అందిందని, ఆయన పై ఘటనలను పురస్కరించుకుని యువజన కాంగ్రెసు కార్యకర్తలను కలుసుకోడానికి బొంబాయి సందర్శించిన సందర్భంగా చెప్పాడు.

లైసెన్సులేనికిరోసిన్ డీలర్ అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 24

నిజామాబాద్‌లో లైసెన్సు లేకుండా కిరోసిన్ అమ్ముతున్న కోమరెల్లి రాజయ్య అనే డీలరును అరెస్టు చేసి 400 లీటర్ల కిరోసిన్‌ను నిజామాబాద్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నది. దాని విలువ రు. 89/-.

ఈ సందర్భంగా నిజామాబాద్ 1వ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

దుర్గాపూర్ ఉక్కుకార్మిక నాయకుడుచక్రవర్తి దారుణ హత్య

కలకత్తా, ఆగస్టు 25

దుర్గాపూర్ ఉక్కు కార్మికుల నాయకుడు శ్రీ మహాంత చక్రవర్తిని బి. ఎస్. టి. యు. సి. గూండాలు కన్న హత్య చేశారు.

బి. సి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ అరుణ్‌సేన్ యీ విషయం చెప్పాడు. శ్రీ చక్రవర్తి ఎల్లోయిడ్ స్టీల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి. నిన్న దుర్గాపూర్‌లో జరగవలసిన ఉక్కు కార్మికుల సమ్మెకై మైక్రోఫోన్ ప్రచారంచేస్తూ ఆయనరిక్షాలోవెళ్తుండగా పట్టపగలే ఈ హత్య జరిగింది, హత్య వెనుక బి.ఎస్.టి.యు సిహస్తం ఉన్నదని అరుణ్‌సేన్ చెప్పాడు.

వాయకుడు చక్రవర్తి హత్యవార్త విన్న వెంటనే కార్మిక సమ్మె వాయిదా వేయవడింది సమ్మెకు ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ రణేన్‌సేన్ అధ్యక్షత వహించాల్సివుంది.

పట్టపగలు జరిగిన ఈ బాహాటమైన హత్యకు బి. సి. టి. యు. సి. తీవ్రనిరసన తెలిపింది. దుర్గాపూర్, అసన్‌సోల్ తదితర ప్రాంతాలలో బి. ఎస్. టి. యు. సి. గూండాయిజం భీకరాకారం ఇండించింది. ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే, ప్రధాని శ్రీమతి గాంధీలకు టెలిగ్రాంలు పంపించారు.

రెండు రైళ్ళు ఢీ

మద్రాసు, ఆగస్టు 24

నేటి ఉదయం ఇక్కడికి దగ్గరగా ఉన్న బేసిన్ బ్రిడ్జివద్ద రెండు పాసింజర్ బస్సు ఢీ కొన్న ప్రమాదంలో 15 మంది గాయపడ్డారు.

ఫ్రాన్స్‌చే 7వ అణ్వస్త్ర ప్రయోగం

వెల్లింగ్టన్, ఆగస్టు 25

పసిఫిక్ సముద్రంలోని మురోవా అటోల్ ప్రాంతంలో ఈ రోజు ఫ్రాన్స్ మరో అణ్వస్త్ర ప్రయోగం జరిపిందని న్యూజిలాండ్ ప్రధాని నార్మన్ కిర్క్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ సంవత్సరానికి బహుశా ఇదే ఆఖరు ప్రయోగం కావచ్చునన్న ఆశాభావం తనకున్నదని ఆయన అన్నారు.

ఫ్రాన్స్ ఈ సంవత్సరంలో ఇప్పటికి ఏడుసార్లు అణ్వస్త్ర ప్రయోగం జరిపింది.

పడవల నిరసన

ముట్టూరు, (జపాన్) ఆగస్టు 25

పసిఫిక్‌లో ప్రదేశంగా జపాన్ అణు పరీక్షకై వెళ్తున్న అణుచోదక నౌక "ముట్సు"ను నిరోధించడానికి వందలాదికార్లు నేడు 60 పడవలను కట్టివేశారు.

అంతకు ముందు 500 మంది జాలర్లు 119 పడవల్లో ఇక్కడి సముద్రంపై నిరసన ప్రదర్శన జరిపారు.

తీర ప్రాంతంలో వందలాది జాలర్లు నిరసన ప్రదర్శనలు జరపగా వారిని నిరోధించడానికి 600 మంది పోలీసులు వచ్చారు. 'ముట్సు' ప్రయోగం జరిపితే ఈ ప్రాంతమంతా అణుధార్మిక దూళితో కలుషితమై, వేలాది కుటుంబాలకు జీవనోపాధి కరువవుతుంది.

గుజరాత్‌లో వరదల పరిస్థితి

అహమ్మదాబాద్, ఆగస్టు 25

నర్మద నదీ నీటిమట్టం క్రమంగా తగ్గిపోతున్నదని నేడిక్కడ అధికారులు ప్రకటించారు.

తొలగించబడిన రైల్వే కార్మికులకు

ఉద్యోగాలివ్వకపోతే దేశవ్యాపితపోరాటం

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 24

బొంబాయిలో ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ 16 వ వార్షికమహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన చెప్పారు. సమ్మెలో పాల్గొన్నందుకు సుమారు 5 లక్షల మందికి వర్తీసులో బ్రేక్ వచ్చిందని ఆయన తెలిపారు.

ప్రస్తుత నిర్బంధ డిపాజిట్ల పద్ధతికి ఆయన వ్యతిరేకత తెలుపుతూ, మరింతగా వేతన స్తంభనకు ప్రభుత్వం పూనుకోరాదని ఆయన హెచ్చరించాడు.



విశాలాంధ్ర

1974 ఆగస్టు 26 సోమవారం

ఉపాధి కార్యక్రమాల నిధి రు. 170కోట్లు ఏమైనట్లు?

ఉపాధి, ఉద్యోగ సౌకర్యాల పెంపుదల కోసం నాల్గవ ప్రణాళికా కాలంలో కేటాయించిన సుమారు రు. 170 కోట్లలో మూడింట రెండు వంతులు డబ్బు కంట్రాక్టర్ల జేబుల్లోకి పోయిందని, ఇటీవల రాజ్యసభలో ఇందుపై ఆడిటర్ జనరల్ నివేదికపై జరిగిన చర్చలో కాంగ్రెసు వారితో సహా వివిధ పక్షాల సభ్యులు విమర్శించారు.

ప్రణాళికా స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియాకూడా ఈ కార్యక్రమాల అమలులో అనేక లోటుపాట్లు, లోసుగులు ఉన్నవని అంగీకరించారు.

అనేక రాష్ట్రాలలో ఉపాధి సౌకర్యాలు కల్పించడానికి తలపెట్టిన రోడ్ల నిర్మాణం, తదితర పనులు కంట్రాక్టర్లకు అప్పగించారు. మస్తరు లేకుండానే, అసలు ఏ పనులు చేయించకుండానే పలుచోట్ల కంట్రాక్టర్లు డబ్బు కాజేసినట్లు చర్చలో వెల్లడైంది.

ఒక వైపున దేశంలో నిరుద్యోగం రోజురోజుకీ విపరీతంగా పెరిగిపోతోంది. కోట్లాది యువతీ, యువకులు నిరాశా, నిస్పృహలతో కృంగిపోతున్నారు. వారిలో పెచ్చు పెరుగుతున్న అసంతృప్తిని మతవాద, మితవాద శక్తులు పెడదోవలు పట్టిస్తున్నాయి.

ప్రణాళికలకు ఎక్కువ నిధులు కేటాయించి ఎక్కువ మందికి ఉపాధి సౌకర్యాలు కల్గించవలసిఉన్న నేటి పరిస్థితులలో, కేటాయించిన కొద్ది నిధులలో ఎక్కువ భాగం దుబారా, దుర్వ్యయం అయిపోతున్నాయి.

కంట్రాక్టర్లు, లంచగొండిఉద్యోగులుకుమ్మక్కయి కోటాను కోట్ల ప్రజా ధనాన్ని అక్రమంగా కాజేస్తూ, భాగ్యవంతులవుతున్నారు.

ఈ 170 కోట్లలో కంట్రాక్టర్లు, లంచగొండి ఉద్యోగులు కాజేసినది కాజేయగా, మిగిలిన ఒక వంతుకూడా సద్వినియోగమవుతుందన్న గ్యారంటీ ఏమీలేదని చర్చల సందర్భంలో పలువురు సభ్యులు భయ సందేహాలను వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల పాత్ర లేకుండా ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే అభివృద్ధి ప్రణాళికలను అమలుజరుపుట ద్వారా అనేక ప్రణాళికలు విఫలమౌతున్నాయి. నిధులు స్వాహా అవుతున్నాయి. దళారులు, లంచగొండులు, స్వార్థపర వర్గాలు అధిక భాగం కాజేస్తున్నారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని సమూలంగా సంస్కరించడంతోబాటు, అన్ని స్థాయిల్లోను ప్రజా ప్రతినిధుల అజమాయిషీ, తనిఖీ, ఉండేటట్లు, ప్రజల ప్రత్యక్ష పాత్ర ఉండేటట్లు చేయడం ద్వారానే యిటువంటి దుబారాలను, దుర్వ్యయాన్ని అరికట్టడానికి వీలవుతుంది.

ప్రభుత్వం అటువంటి మౌలికమైన మార్పులు తీసుకురానంతవరకు యిటువంటి రు. 170 కోట్లు ఇంకెన్నైనా గల్లంతు కావనే హామీలేదు.

ప్రభుత్వ రంగం - కమ్యూనిస్టుపార్టీ

దాదాపుగా ఒక దశాబ్దం క్రితం, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వరంగానికి సంబంధించి తన వైఖరిని స్పష్టంగా నిర్వచించింది. మార్క్సిస్టు - లెనినిస్టు ఆలోచనా పద్ధతిని సిద్ధాంతాన్ని వినియోగించి, కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వరంగ స్థానాన్ని, లక్ష్యాన్ని, పాత్రనూ, స్వభావాన్ని గురించి - విశ్లేషించింది. ఆ ప్రాతిపదికపైన, మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ప్రభుత్వరంగాన్ని గురించి తన వైఖరిని నిర్వచించింది.

ప్రగతిశీల స్వభావమైనా మరియు మరింత కొనసాగి తీరుతుందన్న గ్యారంటీ ఏమీ లేదన్న కమ్యూనిస్టుపార్టీ దృక్పథం సర్వత్రా దక్షిణ యీ విషయం స్పష్టం చేస్తోంది. అది యిప్పటికీ ప్రమాదంలో వుంది. అది నుండి ప్రమాదంలోనే వుంది.

ప్రభుత్వం ఇది జాగ్రత్తగా వర్గానికి గట్టి పట్టుండడం మొక్కుతో యిరుడుకు కారణం కాదు. అసలు ప్రభుత్వాన్ని పూర్తిగా చేజిక్కించుకోవాలని జరిపే పరిణామమైన దాడికూడా దీనికు కారణమేం కాగా, ప్రమాదం ఎప్పుడూ వుండనే వుంది. ఇటీవల అది తీవ్రతరం చెయ్యబడిందనుకూడా. భారతదేశంలో ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాన్ని ఒకానొక రకమైన ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారీ విధానంగా మార్చడమే ఆ దాడి వరమోద్దేశం.

కాగా, ఈ ప్రమాదం రద్దయ్యేంతవరకూ విరోధించడమే భారత కమ్యూనిస్టుపార్టీ ముందు, అలాగే యితర జాతీయ ప్రజాతంత్ర పార్టీలముందు, శక్తులముందు వున్న కీలక సమస్యల్లో ఒకటి. గుత్త పెట్టుబడిదారులు ప్రభుత్వ రంగాన్ని మాంద్రోవేందుకూ, దానిపై దెబ్బ తీసేందుకూ దాడులు కావిస్తున్నారు. అదీ వంటి దాడుల నుండి ప్రభుత్వ రంగాన్ని కాపాడాల్సి వుంది.

ప్రభుత్వ రంగాన్ని ప్రజాతంత్రం చెయ్యాల్సిన తక్షణావశ్యకత

అదే సమయంలో, కమ్యూనిస్టుపార్టీకి మరో విషయంకూడా బాగా తెలుసు. ప్రభుత్వ రంగాన్ని యీనాడున్న స్థితిలో, యథాతథంగా ఉంచేయడంద్వారా అది సోషలిజం కాదని కమ్యూనిస్టుపార్టీకి బాగా తెలుసు. ప్రభుత్వరంగం యింతకు ముందుకాగా, ప్రస్తుతంలాగా అదే నిరంకుశ ప్రజాతంత్ర వ్యతిరేక పద్ధతుల్లోనే నిర్వహింపబడినంత కాలం ప్రభుత్వరంగం గుత్తపెట్టుబడిదారుల ఒత్తిళ్ళకు తలొగ్గక తప్పదు.

ప్రభుత్వరంగాన్ని ప్రజాతంత్రమొనర్చాలన్న డిమాండులో పర్యవసిస్తుంది. ఈ డిమాండుకు అర్థం, ప్రభుత్వరంగ వ్యవహారాల్లో ప్రజాజోక్యం వుండాలని, యీ రంగం కార్యకలాపాలపై మొత్తంగా ప్రజల అదుపు వుండాలని, అందుకు ప్రాతిపదికగా మొదట ప్రజాప్రతినిధుల అదుపు వుండాలని.

మరోవిధంగా చూసినప్పుడు, కార్మికులు, సాంకేతిక ప్రావీణ్యం కలిగిన మేధావులు వారితోబాటు యాజమాన్యంలో ప్రజాస్వామ్య భావాలు కలిగిన విభాగమూ కేవలం యాజమాన్యంలో పాల్గొంటేనే చాలదు, ప్రభుత్వరంగ నిర్మాణ ఉత్పత్తి క్రమంపై గట్టి అదుపు కలిగి వుండాలి.

అంటే ప్రభుత్వ రంగంలోను, ప్రభుత్వ రంగానికి సంబంధించి, వర్గ శక్తుల అలజడులలో ఒక పెద్ద మార్పు తీసుకురావాలన్నమాట.

వేరే మాటల్లో చెప్పాలంటే, భారత దేశంలో యీనాడు విప్లవానికి పరిపాకావస్థ వచ్చేసేటప్పుడు పోరాటంలో ప్రభుత్వరంగం ఒక ప్రధాన అంశంగా, అందులోనూ కీలకమైనఅంశంగా రూపొందిందన్నమాట.

ప్రభుత్వరంగం యీనాడొక ప్రధాన పోరాటరంగంగా మారింది. ఈ రంగంలో మితవాదాంశిశగా ప్రభుత్వయంత్రాంగాన్ని దుమరికట్టి, దాన్ని నామమాత్రదిశగామార్చింది. మితవాదశక్తులను తప్ప కాంగ్రెసులోవున్న మిగతాభాగాలను, కాంగ్రెసులోవున్న వాటితోబాటు, నామమాత్ర ప్రజాతంత్ర శక్తులను కూడగట్టి ఎదురుదాడి సాగించడమే భారతకమ్యూనిస్టుపార్టీ లక్ష్యం.

(న్యూఢిల్లీ, ఆగస్టు 18)

ప్రభుత్వ రంగం - కమ్యూనిస్టుపార్టీ

ఉనుబట్టి, అది సాధ్యంకాలేదు.

పరిశ్రమల్లో పెట్టుబడిదారీవర్గం అధికారంలోకి వచ్చింది అని పరికం పెట్టుబడిదారీ అభివృద్ధి సంతరించుకుపోతున్నది ప్రశ్న - దాదాపు అమెరికన్ పద్ధతి నమాదిగ పెట్టుబడిదారీ విధానమా (బిడోలాకరం లేయా సంపన్నవాదం), లేక స్వతంత్రమైన పెట్టుబడిదారీ అభివృద్ధి సంతానం చేయడుతుందా?

ఈ విషయం చిత్రమైన పోకడలు త్వరా మాత్రమే నిర్ణయించవలసిన మన్నది యాంత్రికమైన విషయం కాదు. మొదటి ఎంపికలో ప్రణాళిక మొదటి తరగతిలో చెందిన పెట్టుబడిదారీ అభివృద్ధి సంతానం. రెండవ ప్రణాళికలో దీనికి విన్నమైన గుణాత్మకమైన మార్పు వచ్చింది. అది రెండవ సంతానాన్ని సూచిస్తుంది. రెండవ ప్రణాళికలో భారీ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం యివ్వబడింది. అందులోనూ, ప్రజాసంగా సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు రాజ్యాల సహాయంతో ప్రభుత్వరంగంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యం యివ్వబడడం కాక జాతీయమైన విషయంకూడా.

పెట్టుబడిదారీ అభివృద్ధి పథంలో పురోగతి స్తంభన

స్వతంత్రమైన పెట్టుబడిదారీ అభివృద్ధి వందాలో పురోగతికి యీనాడు పరిమితులు అవకాశాలు మాత్రమే వున్నాయని, అవి యిప్పటికేఒట్టిపోయాయన్నవిషయాన్నెవరూ మరచిపోరాదు. ఆ వందాలో ముందుకెళ్ళి మన విప్లవ జాతీయ ప్రజాతంత్ర దశకు సంబంధించిన మౌలిక సమస్యలు వేటిని పరిష్కరించలేమన్న విషయాన్ని కూడా మరచిపోరాదు. చిల్లర చిరర, మరో ప్రత్యామ్నాయ అభివృద్ధి వంతా, పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి వంతా వుందనీ, అదొక్కటి మాత్రమే భారతదేశాన్ని గమ్యానికి చేర్చగలదన్న విషయాన్ని కూడా మరచిపోరాదు.

ఏదేమైనప్పటికీ, స్వతంత్ర పెట్టుబడిదారీ అభివృద్ధి వంతాయొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక రోజుకీ, ప్రభుత్వరంగ అభివృద్ధికీ మహత్తరమైన వ్యత్యాసమున్నదన్న విషయం నిర్వివాదమైనది.

నేడుగా ప్రభుత్వ యాజమాన్య రూపం తీసుకోవడమన్నది, భారత ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానం, యొక్క అత్యున్నతమైన అభివృద్ధిదశలో ఒక ఉత్పత్తి క్రమాన్ని త్వరితంగా యిది సమాంతరం చేస్తుంది. ప్రజాతంత్ర జోక్యానికి ఎక్కువ అవకాశాలను కల్పిస్తుంది.

భారతీయ ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానానికి మరో ప్రత్యేక లక్షణం కూడావుంది. సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాల సహాయంతో విడిదీయరాని సంబంధమే అది, అటువంటి సహాయం మూలంగానే ప్రభుత్వరంగం పాల్గొన్నదని ఎలా చెప్పవచ్చో ప్రభుత్వ రంగం అస్తిత్వం లోకి రావడంమూలంగానే అటువంటి సహాయం సాధ్యమైందని చెప్పవచ్చు.

సోవియట్ యూనియనుతోనూ, తదితర మిత్ర సోషలిస్టు దేశాలతోనూ ఆర్థిక సంబంధాలు అభివృద్ధి చెందడమంటే, సామ్రాజ్యవాద దేశాలతో అమెరికా సంబంధాలు పడిపడడమే తత్ఫలితంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక స్థానం కలిగిన భారతదేశం ప్రచండ పోషణిస్తు క్రమ విభజన దిశగా మళ్ళినట్లవుంది.

చివరకు, పరిణామ క్రమం, మన జాతీయార్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం, కొంతమేరకు, భారతీయ గుత్త సంస్థలను ఇబ్బందిపరచిందని తూడా దుఃఖిత చేసింది. కొన్ని కొన్ని పరిశ్రమలను, వ్యాపార పెట్టుబడి విధానాలను భారతీయ గుత్త పెట్టుబడిదారులు చేతుల్లో నుండి తొలగించడం ద్వారా, ప్రభుత్వ రంగం యీ పని సాధించింది.

గుత్తేతర పెట్టుబడి రంగాలను వివిధ రకాలు సహాయాన్ని అందించడంద్వారా, గుత్తపెట్టుబడిదారులకు ఆ రంగాలు కేవలం తోహమంటం, తోకలు కాకుండా విరోధించడంద్వారా కూడా, అది ఈ ప్రయోజనం సాధించింది.

మన జాతీయార్థిక వ్యవస్థలో ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానానికి ఈనాడున్న స్థానమే లేకుంటే గుత్తేతర పెట్టుబడిదారీ పరిశ్రమలు యీనాడు అభివృద్ధి చెందినంతగా చెందక పోవడమాత్రమే అయింది, తట్టుకొని నిలబడగలిగేవేకావు

కాగా, ప్రభుత్వ పెట్టుబడిదారీ రంగం యిప్పటికే, ఒకానొక పరిమిత స్థాయిలోనైనా, గుత్త వ్యతిరేక పాత్రను వహించింది. యీనాటికీ నహిస్తోంది. మనదేశంలో ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వ ప్రత్యేక తరహాకు అనుగుణంగా మాత్రమే అమెరికా అది తరిగింది.

అయితే, యీ విషయాన్ని అతిశయం చేసి చెప్పడం, ప్రభుత్వ పెట్టుబడిదారీ రంగం భారతీయ గుత్త సంస్థలకు తోడ్పడిందని గుర్తించకపోవడం, దాని ఒత్తిడికి లొంగడం లేదనుకోవడం బుద్ధి తప్పే అవుతుంది.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం యీ విధంగా పేర్కొంది: గుత్త పెట్టుబడిదారులు ప్రభుత్వ రంగంలోకి, కంపెనీలలోకి చొచ్చుకుపోకుండా పెంచుకోడానికి తమ యోగిచుసుంటున్నారు. విడికి గుత్తపెట్టుబడిదారులతోబాటు, ప్రభుత్వరంగంలో రకరకాల పొత్తులు పెట్టుకోవాలని, తద్వారా దానిలో మరింతగా కాలూనుకోవాలనీ ప్రయత్నిస్తూవుంటారు.

నిరంకుశ యాజమాన్యం

"ప్రభుత్వ రంగాన్ని ప్రభుత్వం నిర్వహించే తీరూ, కార్మికుల నట్లా, ప్రజల విమర్శనట్లా దాని పైఖరీ, ఎంతో వ్యర్థ కావడానికి, చేతగానితనానికి, పర్యవసాన వైరుధ్యాలు తీవ్రం కావడానికీ; ప్రజల్లో అసంతృప్తికి తావు తీస్తోంది - పీటన్నింటినీ ప్రభుత్వరంగ శత్రువులు వినియోగించుకుంటున్నారు.

"దీనికితోడు, ప్రభుత్వరంగ నిర్వహణ నిరంకుశ యాజమాన్యం చేతుల్లోవుంది. దానిపైన ప్రజాతంత్రయుతమైన అదుపు నంబూలేదు. అందుచేతనే, గుత్తకూటముల ఒత్తిడికి అది మరింతగా గురవుతోంది."

భారతీయ ప్రభుత్వ రంగపు పరిమిత పరిధిలో పుంటే అనాదకత్వాన్నిబట్టి, ప్రజల నిరసనకు కక్షికి గల పరిమితులను బట్టి కూడా ప్రభుత్వ పెట్టుబడిదారీ వర్గ స్వభావం తెలియనగుతుంది.

కాగా, కాంగ్రెసుపార్టీ నేతలు, వారి చేతిలో ఉపకరణాలు అనుకునే విధంగా, ప్రభుత్వరంగమే కొద్ది మార్పులతో చేస్తూ దేశాన్ని సోషలిజానికి నడవకోసం ఆ క్రమం అంత సులభమూ, సరళమూ కాదు. కార్మికవర్గ ఆధ్వర్యంలోనే క్రమశిక్షణల ఎదన కార్యాచరణద్వారా ప్రభుత్వ సామ్యవాదీకరణ మొదటిమెట్టు అవగలదు.

అదే సమయంలో, కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం ప్రభుత్వ పెట్టుబడిదారీరంగం మన దేశ ఆర్థిక వ్యవస్థలో సహించే పాత్రను గురించి అభిప్రాయం చెప్తుంది. మన ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం నవవర్గం ముడిపడి వుంది, ఒకానొక ప్రత్యేకత కూడా కలిగివుంది. ఈ ప్రత్యేకత ఏమంటే, భారత పెట్టుబడిదారీ వర్గంయొక్క బహుముఖ, ప్రత్యేక స్వభావానికి అనుగుణంగానే వుంది.

"స్వతంత్రమైన జాతీయార్థిక వ్యవస్థను నిర్మించడానికి, విదేశ గుత్త పెట్టుబడిదారీ సంస్థల నట్టునూ, కొంతమేరకు భారతీయ గుత్తసంస్థల నట్టునూ బలహీనపరచడానికీ" ప్రభుత్వరంగం కొద్దిపాత్రవహిస్తుందని కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం పేర్కొంది.

భారత ప్రభుత్వానికి గల సామ్రాజ్యవాదవ్యతిరేక పాత్ర

భారత ప్రభుత్వం మొత్తం పెట్టుబడిదారీ వర్గానికి చెందినది. భారత బూర్జువా వర్గంలోని గుత్తేతర పెట్టుబడిదారీ శ్రేణి కూడా యిందులో వుంది. యీ శ్రేణి సామ్రాజ్యవాద వ్యతిరేక పాత్ర వహించాల్సివుంది. మన స్వాతంత్ర్యానికి అవసరమైన పునాదిని నిర్మించడానికి జరిగే పోరాటానికి దీని అవసరం మరెంతైనావుంది, ఒక్క విషయం మనమిక్కడ చెప్పాల్సివుంది: మనఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగంలేదే ఆర్థిక స్వాతంత్ర్యం దిశగా భారతదేశం పాగిస్తున్న పురోగతి, అది పరిమితమే అయినా, కుంటుపడినా సాగుతున్నా, జరిగి వుండేదికాదు.

ప్రభుత్వరంగ మీనాడు ఉక్కు, బారీ ఇంజనీరింగు, విద్యుచ్ఛక్తి, యంత్ర పరికరాలు, రైల్వేలు, రవాణా, రసాయనాలు, నూనె మొదలైన వాటిలో ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించి దాన్ని ఏర్పాటు యిదార్థం రుజువవుతోంది. సామ్రాజ్యవాదులు ఆదరింపులకు, తిరస్కారాలకూ వ్యతిరేకంగా మన దేశం తన స్వాతంత్ర్యాన్ని పునరుద్ఘాటించుకోవాలన్నప్పుడు, అందుకు తోడ్పడేది యీ పరిశ్రమలే కదా.

ఈ కారణంగా, పారిశ్రామికాభివృద్ధికీ, ఆర్థిక స్వాతంత్ర్యానికీ ఉత్పత్తి సాధనాలమీద తమాసాచేసే భారీ యంత్రాల స్థానమే మూలం. మరి, వాటిని స్థాపించాలంటే పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టాలి. పరిశ్రమలమధ్య సమన్వయం వుండాలి. శిక్షణ పొందిన వ్యక్తులుండాలి. మరెన్నదార్థాలు మొదలైనవి వుండాలి. ఆర్థిక వ్యవస్థలో కొంత మేరకు ప్రభుత్వ జోక్యము దానిపై ప్రభుత్వానికి కొంత అదుపూ వుంటేగాని యిది సాధ్యంకాదు. 19వ శతాబ్దంలో పశ్చిమ యూరప్‌లోనూ, ఉత్తర అమెరికాలోనూ జరిగినట్లుగా సంప్రదాయ సిద్ధమైన పద్ధతుల్లో నల్లేరుపై బండిలా సాగిపోదు.

సామ్రాజ్యవాద వ్యతిరేక ఆర్థిక పునాది నిర్మాణంలో రెండు పద్ధతులుంటాయి లేవు. ఒకే ఒక్కటుంటుంది. అది, ప్రభుత్వరంగం ప్రాధాన్యమై, సంఘటితపడి, అభివృద్ధి చెందడం, వర్గశక్తుల సహకార సంబంధం యిందులకు విన్నుగా వున్నట్లయితే, భారత దేశం పెట్టుబడిదారీ యేతర సంధిలో ప్రవేశించి యుండేది. అయితే, 1947 లో మన దేశంలో అనాడు వివిధ వర్గాలున్న స్థానాలు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఎన్. పింక్ త్రామయ్య, ఎ. పుల్లయ్య. ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. సత్యనారాయణ, కార్యదర్శులుగా శ్రీయుతులు యం. మల్లయ్య, యం. బుచ్చిరాములు, యం. భద్రయ్య ఎన్నికైనారు.

సమావేశంలో రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. యాదగిరి ఉపాధ్యాయుల సమస్యలపై ప్రసంగించారు.

పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది.

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

భీమవరం, ఆగస్టు 20

భీమవరం జిలాలా ప్రభుత్వ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘ సమావేశం యీ నెల 11 తేదీన జిల్లా సంఘాధ్యక్షుని సమక్షంలో జరిగింది. ఈ క్రింది వారిని నూతన కార్యవర్గంగా ఎన్నిక చేసారు.

అధ్యక్షులుగా శ్రీ జి. వెంకటరత్నం, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు షేక్ అలి, పి. హెచ్. దర్శరాజు, కార్యదర్శిగా శ్రీ వి. భాస్కరరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎ హెచ్. దుర్గారావు, శ్రీ ఎ. వెంకటరత్నం, కోశాధికారిగా శ్రీ జి. కోటిలింగం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ వి. శ్రీనివాసరావును ఎన్నుకొన్నారు.

పంచాయితీ రాజ్ ఉపాధ్యాయుల సమావేశం

వరంగల్, ఆగస్టు 20

వరంగల్ జిలా పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంఘం కౌన్సిల్ సమావేశం ఈనెల 10 తేదీన హనుమకొండలో శ్రీ జి. సర్వింహారెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ప్రధానకార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణ ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను ఆమోదించినప్పుడు. నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ ఇ. నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఎన్. పింక్ త్రామయ్య, ఎ, పుల్లయ్య. ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. సత్యనారాయణ, కార్యదర్శులుగా శ్రీయుతులు యం. మల్లయ్య, యం. బుచ్చిరాములు, యం. భద్రయ్య ఎన్నికైనారు.

సమావేశంలో రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. యాదగిరి ఉపాధ్యాయుల సమస్యలపై ప్రసంగించారు.

హైదరాబాదులో రిజర్వ్‌బ్యాంకు సిబ్బంది ప్రదర్శన

హైదరాబాదు, ఆగస్టు 21

వేతన స్తంభన అర్డినెన్సుకు వ్యతిరేకంగా ఈనెల 22 న ఇక్కడ రిజర్వ్ బ్యాంకు సిబ్బంది ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలో 100 మంది పాల్గొన్నారు.

రిజర్వ్‌బ్యాంకు సిబ్బంది అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. కృష్ణారెడ్డి ప్రదర్శనకు నుద్దేశించి ప్రసంగిస్తూ వేతన స్తంభన అర్డినెన్సును కార్మిక వర్గం మొత్తం తిరస్కరించిం దన్నారు.

ప్రభుత్వం అమలులోనున్నన్ను ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి సంసిద్ధం కావలసిందిగా ఆయన బ్యాంకు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం

గోదావరిఖని, ఆగస్టు 20

గోదావరిఖని యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ ఎం. నారాయణ అధ్యక్షతన జూలై 27 వ తేదీన జరిగింది. సభకు సుమారు 1500 మంది హాజరయారు. రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ మల్లిక్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కొమరయ్య, జిలా కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ఎం. లక్ష్మీనరసింహారావు పట్టణ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ సర్వా రాజలింగయ్య వేదికపైకి ఆహ్వానించారు.

పుల్లారెడ్డి యువజన సమాఖ్య నడిపిన పోరాటాలను వివరించి ప్రజా పోరాటాల నిర్వహణలో యువకులు ముందుండవలసిందిగా కోరారు. ఉద్యోగులు శ్రీ కొమరయ్య ప్రసంగించారు. నిర్వాసిత వేతనఆర్డినెన్సును తిప్పికొట్టడంతో యువ కార్మికులు సిద్ధంగా వుండవలసిందిగా వక్తలు పిలుపిచ్చారు.

భాస్కరరావు తుది పలుకులతో సభ ముగిసింది.

విద్యార్థి నర్సుల నిరశనదీక్ష

కర్నూలు, ఆగస్టు 23

పైచదువు పెంచాలని, యితర కోరికలు కల్పించాలని డిమాండుచేస్తూ కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో శిక్షణపొందుతున్న ముగ్గురు నర్సులు నేడు హాస్పిటల్ వద్ద 24 గంటల నిరశనదీక్ష ప్రారంభించారు.

నిరశన దీక్షలో పాల్గొన్నవారు మిస్ అహల్య, మిస్ దనుంధాగ్లోరి, మిస్ పుష్పలత.

స్వర్ణకారుల సంఘ అఖిలభారతమహాసభ

హైదరాబాద్, ఆగస్టు 21

అఖిల భారతీయ స్వర్ణకార సంఘం మహాసభలు హర్యానాలో ఈ నెల 25 నుండి 28 వరకు జరుగుతాయి.

ఆంధ్ర ప్రదేశ్‌నుండి వెళ్ళవలసిన ప్రతినిధులు ప్రతినిధి రుసుం రు. 25, ఆహ్వాన సంఘానికి రు. 10 మొత్తం రు. 35 శ్రీ షోహన్‌లాల్ వర్మ, ప్రధాన కార్యదర్శి 657, మాలివాడ, పహాడ్, ఢిల్లీ-6కు గాని, లేక ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణ కార సంఘ కోశాధికారి శ్రీ ఎన్. దస్తగిరి, 8/175, బంగారుమాడివీధి, కాడిపత్రి, అనంతపురం జిల్లాకు గా పి సంపాలని రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ వి. ధర్మ లింగాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

రెండెడ్లబండితో బస్సు ఢీ

నెల్లూరు, ఆగస్టు 21

నెల్లూరులోని పాత పెద్దాస్పత్రి సమీపంలో ఆటోబస్ రెండెడ్ల బండిని కాటేసి ఇస్సు (ఎం. పి. వి. 6403) ఢీకొనగా ఒక వ్యక్తి మృతిచెందాడు.

అతనిపేరు దర్శిరాల చిన అంజయ్య. పొత్‌మోపూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ పి.దశరథరామయ్య, నెల్లూరుజిల్లా వ్యవసాయకార్మిక సంఘ నాయకులు శ్రీ వర్ధనేమయ్య, శ్రీ టి. రాయప్ప నెల్లూరుజిల్లా కలెక్టరును, డి. ఆర్. ఓ. మ అడిషనల్ పోలీసు సూపరింటెండెంటును కలుకొని యీబస్సు వర్షానకడిమన్‌లోవుండేందుకు, పరిగా నడిపేందుకు తర్యలు తీసుకోవాలని, యింతకుముందుకూడా యిదే బస్సు ఒక తీవ్ర ప్రమాదం చేసిందని తెలిపారు. ఈ బస్సు యజమాని లైసెన్సు వున్న డ్రైవర్లను పెట్టకుండా, ఓవర్‌లోడ్ చేసుకుంటూ, కాలుష్యకరంగావర్కర్లను పెట్టి నడిపించడంవంటి అనవసరపనులు చేయటం అందుకు కారణమని తెలిపారు.

యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం

గోదావరిఖని, ఆగస్టు 20

గోదావరిఖని యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ ఎం. నారాయణ అధ్యక్షతన జూలై 27 వ తేదీన జరిగింది. సభకు సుమారు 1500 మంది హాజరయారు. రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ మల్లిక్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కొమరయ్య, జిలా కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ఎం. లక్ష్మీనరసింహారావు పట్టణ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ సర్వా రాజలింగయ్య వేదికపైకి ఆహ్వానించారు.

పుల్లారెడ్డి యువజన సమాఖ్య నడిపిన పోరాటాలను వివరించి ప్రజా పోరాటాల నిర్వహణలో యువకులు ముందుండవలసిందిగా కోరారు. ఉద్యోగులు శ్రీ కొమరయ్య ప్రసంగించారు. నిర్వాసిత వేతనఆర్డినెన్సును తిప్పికొట్టడంతో యువ కార్మికులు సిద్ధంగా వుండవలసిందిగా వక్తలు పిలుపిచ్చారు.

భాస్కరరావు తుది పలుకులతో సభ ముగిసింది.

భూస్వాముల ఘాతుకం

[1 వ పేజీ తరువాయి]

పంపారు.

చక్రవడీ చక్రకొలకిండ నలుగురుతున్న హరిజనులు

ఎడమర విన్నపుడు గ్రామంలోని కొండపు భూస్వాములు వారాలికి రు. 10 లు అప్పు యిచ్చి ప్రతి సోమవారం రు. 2-50 వడ్డీ వసూలు చేస్తారు. ఈ వడ్డీ పది రూపాయలలో ముందే మినహాయించుకుంటారు.

ఒక వారం వడ్డీ యివ్వకపోతే రెండవ వారంలో 12-50, వడ్డీ 3-50 కలిసి 16-00లు వసూలు చేస్తారు. రెండవ వారం యివ్వకపోతే అది మూడవ వారానికి రు. 20 లు అవుతుంది. ఇరువది రూపాయలు జట్టీ క్రింద వ్రాసుకొని కొంతకాలంలో బస్తా రాష్యం కాని, దాని ఖరీదుకాని వసూలు చేస్తారు. అసలు ఏనాడో తిన్నా చక్రవడ్డీ క్రింద, జట్టీ క్రింద వందలాదిరూపాయలు తేల్చివేస్తారు. అసలు కర్రం పీడిస్తున్నారు. గడేసుల రామారావు ఈ వడ్డీపై 22 ఎకరాలు సంపాదించాడు. తమపనివుంటేనేగాని వ్యవసాయ కూలీలు సరికి తీసుకొని వెళ్ళ ఇష్టపడరు. కొందరికట్టి బాకీలో జమకట్టుకొని కూలీ మాత్రం యివ్వకపోతే కొట్టి తీసుకొని వెళ్తారు. యీ సరిస్థితికి ఫిర్యాదు చేసిన కుటుంబాలు సుమారు 25 యింటి గ్రామాలకు వెళ్ళిపోయాయి.

రక్షణలేని స్థితిలో ఎర్రపు గోదావరిజిల్లా పోలీస్ సూపరింటెండెంటు యీనెల 17 వ తేదీన హరిజనులు అర్జీ యిచ్చినపుడు రక్షణ కలుగజేయవలసిందిగా కోరగా సర్కిల్ యిన్స్పెక్టరును పంపి రక్షణ ఏర్పాట్లు చేస్తానన్నారు.

పై సంగతులు తెలిసి ఈనెల 18 వ తేదీన పశ్చిమగోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ పులవర్తి విజయసారథి, కాడేపల్లిగూడెం తాలూకా సహాయ కార్యదర్శి శ్రీ కాళ్ళ

రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాలు

సుప్రీంకోర్టు తీర్పులో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మినహా, రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు, తమ మంత్రుల సలహా మేరకు రాజ్యాంగంలో తమకు ఒప్పజెప్పిన అధికారాలకు అనుగుణంగా రాజ్యపరిపాలన వ్యవహరిస్తారు. అప్పీళ్ళపై తీర్పులిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు శ్రీ ఎ. ఎన్. గ్రోవర్, శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి, శ్రీ ఎ. వరదరాజన్ ఈ తీర్పు వెలువరించారు.

ఎంజిఎం జాడీషియల్ సర్వీసులో పని చేస్తున్న ప్రొబేషనర్లు, తమ ప్రొబేషన్‌లను పొడిగించటంతో తాము చేసిన ఉత్తరువులను ఎలాంటి చట్టం దాఖలు చేయకుండా అప్పీళ్ళపై తీర్పులిస్తూ పై విధంగా వ్యవహరించారు.

అప్పీళ్ళను అమోదించి ఆ ఉత్తరువును త్రోసివేస్తూ, కోర్టు యిచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే, జస్టిస్ శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి, శ్రీ ఎ. వరదరాజన్ వ్రాశారు.

అయితే ఆ అడ్జస్టుమెంటు కాని వేటివరకు ఇవ్వలేదు.

రాష్ట్రపతి తన మంత్రుల సలహా మేరకు పని చేయవలసి వున్నప్పటికీ, దానికి కట్టుబడి వుండవలసి వున్నప్పటికీ, ఆర్టికిల్ 141 ప్రకారం రాజ్యాంగనిబంధన మేరకు అయన వ్యక్తిగత తీర్పు యివ్వవలసిందేనని, ప్రధాన న్యాయమూర్తి ఉత్తరువులతో ఏకీభవిస్తూ, న్యాయమూర్తులు శ్రీ కృష్ణయ్యర్, భగవతి విడుదల చేసిన తీర్పులో తెలిపారు.

పెన్షనివర్లొని మంత్రివర్గ లేక పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థతో భారత దేశ రాజ్యాంగ పద్ధతి పరిశీలించినట్లయితే రాష్ట్రపతి తన మంత్రుల సలహా మేరకు పనిచేయవలసి వుంటుందని ఉభయ న్యాయమూర్తులు అభిప్రాయం వ్యక్తంచేశారు.

రాజ్యాంగం మేరకు రాష్ట్రపతి, గవర్నర్లు పరిపాలన నిర్వహించవలసి వుండగా, ప్రభుత్వ వ్యవహారాలను మంత్రులు నిర్వహించాలని, ఆ వ్యవహారాలు దేశ ఆధిపతికి సంబంధించినవి కానవి ఉభయ న్యాయమూర్తులు తెలిపారు.

మంత్రులు ఒక అభిప్రాయానికి వచ్చి నట్లయితే, రాజ్యాంగ పరంగా, దానిపై రాష్ట్రపతి అభిప్రాయాన్ని పొందవలసి వుంటుందని వారు చెప్పారు.

ప్రొబేషనర్ జాడీషియల్ ఆఫీసర్లు శ్రీ సంపేరసింగ్, శ్రీ ఈశ్వర చంద్ అగర్వాల్, దేశ అధిపతులకు గల అధికారాలపై తమ పిటిషన్‌లో కొన్ని అంశాలను లేవనెత్తారు. పై యిద్దరు ఉద్యోగాలనుండి తొలగింప బడ్డారు.

భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి కేవలం నామ మాత్రపు అధిపతి కారని, అయనతో సంప్రతించి పనిచేసే అవసరం, ప్రోత్సహించేందుకు, హెచ్చరించేందుకు కూడా అయన హక్కు కలిగియున్నారని ఆ న్యాయమూర్తులు తెలిపారు.

మంత్రిమండలి సలహా మేరకు పనిచెయ్యడమంటే, మంత్రివర్గ అభిప్రాయమెంటని అమోదించడం కాదు దాని అర్థం. మంత్రి వర్గం ఒక తుది అమలుజరపాలని ప్రతిపాదించినప్పుడు రాష్ట్రపతి దానికి ఆక్షేపణలను లిఖితపూర్వకంగా వ్రాయవచ్చు. అవసరమైతే మంత్రివర్గ సభ్యులను ఆ సమస్యను ఎరికి పరిశీలించవలసిందిగా కోరవచ్చును. అలాగే సాధారణ మార్గం వారు తుదిసలహా మాత్రం రాష్ట్రపతి అమోదించవలసివుంటుందనిగా తెలిపారు.

బందరులో సభ

అధిక ధరలకు వ్యతిరేకంగా

ఇందరు, ఆగస్టు 26

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అధిక ధరలకు వ్యతిరేకంగా ఈనెల 28 న ఇక్కడి అఖిల ఎత్తు సభ జరిగింది.

తమ్మారెడ్డి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వర్యయంగా చెల్లించారు.

ఈ సందర్భంగా శ్రీ తమ్మారెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర పార్టీ భవన నిర్మాణ నిధులలో 2. శాతానికి పైగా విరాళంగా యిచ్చి కోడ్ పడుతున్న రాష్ట్ర కార్మికుల కార్మికులకు ప్రదేశ్ పార్టీ కార్యవర్గం అభినందనలు తెలియచేశారు. చెమటోడ్చి సంపాదించిన డబ్బును త్యాగం చేయడం గొప్ప విషయమన్నారు.

కొత్తగూడెం కార్మికసంఘ ఎన్నికలలో ఒకటైన కామ్రేడ్ సుబ్బారావు అకాల మరణ నిధికి కార్మిక పోరాటాలకు అన్ని సమయాలలో కమ్యూనిస్టుపార్టీ అండగా నిలుస్తుందనిపోయి యిచ్చారు.

మన దేశంలోని పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికవర్గం రాజీలేని వర్గ పోరాటాన్ని కొనసాగిస్తుందని.

జీతభత్యాల పరిధి పోరాటంపరిధి వుండరాదని తమ్మారెడ్డి అన్నారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం విధానాలు మార్చలేదని, కమ్యూనిస్టుపార్టీకి నిశ్చితమైన అభిప్రాయం వుంది. దీనిస్థానే అతిగాని ఇతర ప్రజాస్వామిక శక్తుల బలప్రదర్శనాన్ని ఏర్పాటు చెయ్యాలని చెప్పారు.

పోషణలోపంపేయలో ఇందిరాగాంధీ అమలు పరుస్తున్న ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు విరసనగా భారతకమ్యూనిస్టుపార్టీ తలపెట్టిన పోరాటాలలో అధికసంఖ్యలో పాల్గొనవలసిందిగా కార్మిక కర్షకులకు విజ్ఞప్తి చేశారు.

రాజబహదూర్ గౌడ్ ప్రసంగం

ఎం. పి. టి. యు. సి. అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదల నిరోధంపేరుతో యిటీవల ప్రకటించిన ఆర్డినెన్సును తీవ్రంగా విరసించారు.

ఉత్పత్తి తగ్గించే పన్నుపన్నుపనున్న పెట్టుబడిదార్లకు ప్రభుత్వం లొంగి ధరలు పెంచకోంది. ఇందుకు పేదప్రజలను కార్మిక వర్గాన్ని బలి చేస్తున్నదని గౌడ్ విమర్శించారు.

తెలంగాణలో ప్రసంగించిన శ్రీ గౌడ్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ మన దగ్గర "పిల్లి కొరకు మనపట్టూ నోట్లకొరకు పెట్టుబడిదారుల చుట్టూ తిరుగుతున్న యీ ప్రభుత్వవిధానాలను, మాత్రం మనకిచ్చి అతరణలో పెట్టుబడిదారులకు పనిచేస్తోందని చెప్పారు.

ఉత్పత్తిదారులం మనం. వంతత్తి దారులు వారం. కష్ట జీవులకు గడక, వాస్తవ జీవులకు విరియాని పెట్టి పద్దతులు యింక సాగవని ప్రజానీకం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తోందని అన్నారు.

కార్మికవర్గం యింక ప్రజాపంథాతో దేశవ్యాప్త కార్యాచరణను రూపొందించి, ప్రభుత్వాన్ని పనాలు చేస్తుందని చెప్పారు.

ఆరోజు టాకిలో జరిగిన యీ సమావేశానికి కాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నారాయణ అధ్యక్షత వహించాడు.

సమావేశంలో శ్రీయుతులు కొమరయ్య, గంగారాం, కుమారస్వామి, దేవ మల్లయ్య రాజేశ్వరరావులు ప్రసంగించారు.

బొంబాయిలో రిలే నిరశన దీక్ష

సూపర్ వైజింగ్ స్టాఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యాన

బొంబాయి, ఆగస్టు 24

అలిండియా స్టేట్ బ్యాంకు సూపర్ వైజింగ్ స్టాఫ్ ఫెడరేషన్ పక్షాన యిక్కడ రిలే నిరశన దీక్ష ప్రారంభించారు.

రోజూకి ఒక్కొక్కరు చొప్పున రిలే నిరశనం కొనసాగిస్తారు. 16000 మంది బ్యాంకు ఆఫీసర్లకు పై ఫెడరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలియచేయబడింది.

నేటికి మూడు రోజులుగా యీ రిలే నిరశనం జరుగుతోంది. ఇదివరకున్నంగా అండ్ ఇంటర్ వెర్లలో వివిధ ప్రాంతాలవద్ద నినాదాలిస్తూ ప్రదర్శనలు జరుపుతున్నారు.

దీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా నిలిచి వున్న అధికార్ల అధికారత్వం పునర్నిర్ణయం సమస్యపై యీ ఆందోళన జరుపుతున్నట్లు ఫెడరేషన్ తెలియజేసింది.

అంతేకాక, ఢిల్లీలో ఒక యూనియన్ నాయకుల పై పగ పాదించి తుర్యాలు జరుపుతూ, కేంద్ర నేర పరిశోధక శాఖ పరిశీలన కొనసాగిస్తున్నందుకు నిరసన తెలుపడం ఉద్యమంలో భాగమని తెలిపింది.

ఇద్దరు వ్యక్తులు సజీవదహనం

హైదరాబాద్, ఆగస్టు 25

కర్నూలు జిల్లా ఎర్రగిరి గ్రామంలో గత బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో శ్రీ నాగయ్య అనే వ్యక్తి, అతని కి వెండి కుమార్తె సజీవదహనం అయ్యారు.

ఇంటికి నిప్పు అంటుకోగానే ఇంట్లో పొరబడి కొన్ని వస్తువులు తీసుకొని రావడానికి ప్రయత్నించగా వారిద్దరునూ చెందడం జరిగింది.

శ్రీ గిరికి వీడ్కోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

పదవీ విరమణచేసిన రాష్ట్రపతి శ్రీవి. వి. గిరికి నేడు మనంగా వీడ్కోలు చెప్పబడింది. శ్రీ గిరి నేడు బెంగుళూరు బయలుదేరి వెళ్లారు.

ఢిల్లీ విమానాశ్రయంలో నూతనరాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, లోక్‌సభ స్పీకర్ శ్రీ కె.ఎస్. రావు, కేంద్ర మంత్రులు, ఢిల్లీ మేయర్ శ్రీ కె. ఎన్. షా, త్రివిధ దళాధిపతులు, పార్లమెంటు సభ్యులు అయనకు వీడ్కోలు చెప్పారు.

ఇ. ఎ.ఎస్.కు చెందిన రాకెట్‌తో విమానంలో ఎక్కేముందు శ్రీ గిరి ఎత్తుకాపితే కడుతో మాట్లాడుతూ ప్రతి పౌరుడికి మూడువూళ్లు తండి, నివసించడానికి ఇల్లు సరిపడా బట్టలు ఇవ్వడం కార్యాలు ఇవ్వించుటలు ప్రజలు బహిరంగా ప్రభుత్వం చేపట్టే నిర్మాణాత్మక కార్యక్రమాలకు సహకరించాలని అన్నారు

కేవలం మాటలు ప్రసంగాలు ఈ పని జరగదని పాదించడానికి సహాయ పడవని అన్నారు.

మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో భారతదేశం అనేక త్యాగాలు చేసి స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొన్నదని, ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకొనడానికి అస్త్రదు ఏమిచేశామో, ఇప్పుడూ అదే విధంగా చెయ్యాలి వుందని అన్నారు.

భారత దేశానికి మంచి భవిష్యత్ వుంది. ప్రజలు శాంతి, సమత వర్ధ నివ్వడం లేకుండా ఐక్యంగా నిలబడ రాజ్యాంగ పద్ధతిలో పొందుపరచిన ప్రాథమిక హక్కులన్ని కాపాడుకోవాలని కోరారు.

గిరి సంవత్సరాల్లో ప్రజలు తన పనిని చూసిన అనురాగాలను అయన కృతజ్ఞతలు తెలిపారు.

అంతకుముందు శ్రీ గిరి నూతన రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌తో కలిసి రాష్ట్రపతిభవన్ వుండే కారులో విమానాశ్రయానికి వచ్చారు. రాష్ట్రపతి అంగరక్షకులు గౌరవవందనం చేశారు

ప్రత్యేకతవాలాబిళ్ళ విడుదల

శ్రీ గిరి గౌరవార్థం రాష్ట్రపతి భవనంలో జరిగిన తేనీటి విందులో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రత్యేక తపాలాబిళ్ళను విడుదల చేశారు.

ఈ ప్రత్యేక స్టాంపుగల ఒక అట్టను కమ్యూనికేషన్సు శాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి శ్రీ గిరికి బహూకరించారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ మాట్లాడుతూ శ్రీ గిరి సేవలను అయన నెలకొల్పిన సాంప్రదాయాలను దేశం ఎప్పుడూ గుర్తుంచు కొంటుందని ఈ తపాలాబిళ్ళ కృతజ్ఞతకు చిహ్నమనిఅన్నారు

బెంగుళూరులో స్వాగతం

మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి బెంగుళూరు చేరుకొన్నప్పుడు విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం చెప్పారు.

గవర్నర్ శ్రీమోహన్‌లాల్ సుఖాడియా ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్, మంత్రివర్గ సహచరులు స్వాగతం చెప్పిన వారిలో వున్నారు.

శ్రీ గిరి పేరు కేంద్రమంత్రి టి. ఎ. పాయ్ కూడా వచ్చారు.

ఆ తరువాత శ్రీ గిరి కారులో అయనగర్ లోని తమ నివాసగృహానికి వెళ్ళారు.

జాతీయ ఎరువుల కంపెనీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ప్రభుత్వ రంగంలో భటిండా, పానిపట్, మధురలో మూడు ఎరువుల ఫ్యాక్టరీలు ఏర్పాటును అమలు చేయడానికి కొత్తగా ఎర్పాటైన జాతీయ కంపెనీ ఏర్పాటు చేయబడింది.

ఈ కంపెనీ మొదటి పారిగా రు.133.40 కోట్ల వ్యయంతో పంజాబ్‌లోని భటిండాలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని చేపడుతుంది.

ఈ ఫ్యాక్టరీలో రోజుకు 1650 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది.

ఫ్యాక్టరీ నిర్మాణానికి రు. 58 కోట్ల విదేశ మారక ద్రవ్యం వ్యయమవుతుంది. ఇందుకు సంబంధించి జపాన్‌తో 14 మిలియన్ డాలర్ల రుణ వొప్పందం ఇంతకు ముందే జరిగింది.

జపాన్‌కు చెందిన టోయో ఇంజనీరింగ్ కార్పొరేషన్‌తో ఫ్యాక్టరీకి సంబంధించిన ఇంజనీరింగ్, సర్వీసింగ్ కార్యక్రమాలపై వొప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ 36 నెలల్లో పూర్తి కావాల్సివుంది.

ఈ ప్రణాళికలో ఉత్పత్తి ప్రారంభం చాల్సిన 5 ప్రభుత్వ రంగ ఎరువుల ఫ్యాక్టరీల్లో భటిండా ఫ్యాక్టరీ ఒకటి.

కొన్ని ప్రాంతాలలైన ఎరడేష్, త్రాంబే లలో మరో రెండు ఫ్యాక్టరీలను భారత ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ నిర్మిస్తుంది.

జయప్రకాశ్ లక్నో రాక

లక్నో, ఆగస్టు 24

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సోమవారం లక్నో వచ్చినప్పుడు విద్యార్థులు, ప్రజలు అయనకు స్వాగతం చెప్పారు.

రైల్వే స్టేషన్‌లో స్వాగతం చెప్పడానికి వచ్చిన వారిలో సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ రాజ్ నారాయణ్, పండిత్ నాయకులు శ్రీ సి. బి. గుప్తా, లక్నో యూనివర్సిటీ ప్రెస్ వైస్‌చాన్సలర్ శ్రీ ఎ. జె. ముస్తఫా వున్నారు.

రైల్వేస్టేషన్‌లో పోలీసు బందోబస్తు నిపక్షపాతంగా జరిగింది.

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

రాజ్యసభలో తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

గుజరాత్ రాష్ట్రంలో మరో అరు నెలలపాటు రాష్ట్రపతిపాలన పొడిగించాలని కోరుతూ హోంమంత్రి శ్రీ దీక్షిత్ నేడు రాజ్యసభలో తీర్మానం ప్రతిపాదించారు

వచ్చే సెప్టెంబరు 11 నాటికి అక్కడ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన గడువు ముగుస్తుంది.

ప్రస్తుతం గుజరాత్‌లో శాంతి భద్రతల పరిస్థితి మరింత మెరుగైందని మంత్రి దీక్షిత్ అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికలను నాయదా ఎప్పుడు పోవాలన్న ఉద్దేశ్యం కేంద్రానికి లేదని శ్రీ దీక్షిత్ అన్నారు. అయితే పొడిగింపు ఇచ్చిన ఆరునెలల కాలం ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించి అక్కడ ప్రజాస్వామిక పాలన నెలకొల్పవలసి వుంటుందని అన్నారు.

ఇంద్రదీప్‌సిన్హా విమర్శ

అంతకు ముందు కమ్యూనిస్టులకు సభ్యులు శ్రీ ఇంద్రదీప్‌సిన్హా మాట్లాడుతూ విద్యార్థులలో విభేదాలను సృష్టించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

గుజరాత్ గందరగోళాల వెనుక విదేశ హస్తం వుందా లేదా అన్న విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ యోగేంద్ర మోకా మాట్లాడుతూ పరిపాలన వస్తువులు వంపిణీ పద్ధతిలో జరిగేందుకు ప్రణాళిక టీమను ఎర్పాటు చేయాలని కోరారు.

జనసంఘ నాయకులు శ్రీ అద్వాని రాష్ట్రపతి పాలన పొడిగింపును వ్యతిరేకించారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి కుంతర్ మాట్లాడుతూ అశాంతి సంభవించకుండా సత్వరం ఆహారధాన్యాలను గుజరాత్‌కు సంపాలని అన్నారు.

మార్క్సిస్టుపార్టి సభ్యులు శ్రీ విరేన్ మోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంతవరకు ఎన్నికలను జరపనందుకు ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్‌ను విమర్శించారు.

మురార్జీ పర్యటన

అహ్మదాబాద్, ఆగస్టు 24

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగిస్తే దానికి వ్యతిరేకంగా తమ పార్టీ ఆందోళన ప్రారంభిస్తుందని సిండికేట్ నాయకులు శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటించారు.

"మంత్రివర్గ విస్తరణ సంకల్పం లేదు"

— శ్రీ బ్రహ్మానంద

లక్నో, ఆగస్టు 24

మంత్రివర్గాన్ని విస్తరించే ఆలోచన ప్రస్తుతానికి లేదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. యన్. బహుగుణ నేడిక్కడ తెలియజేశారు.

పత్రికా విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మంత్రివర్గాన్ని ప్రస్తుతం విస్తరించవలసిన అవసరంకూడా కనిపించటంలేదని అన్నారు

అసంతృప్తిని పెంచి మంత్రివర్గం సంఖ్య పెరుగుతుందని విలేకరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అక్టోబరు చివరలో గాని, నవంబరులో గాని మంత్రివర్గ విస్తరణ జరగవచ్చునని ముఖ్యమంత్రి సమ్మిళిత వర్గాలు తెలియజేశాయి.

భారత్-సోవియట్ సంయుక్త కమిషన్

సెప్టెంబరులో సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

భారత-సోవియట్ యూనియన్ ఆర్థిక సాంకేతిక సహకార సంయుక్త కమిషన్ రెండవ సమావేశం మాస్కోలో సెప్టెంబరు ద్వితీయార్థంలో జరుగుతుందని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

రెండు దేశాలు సంప్రదించుకొని అన్నిత మైన తేదీలను నిర్ణయిస్తాయి.

ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ సంయుక్త కమిషన్ అధ్యక్షులో ఒకరు.

మద్యపాన నిషేధం బిల్లుకు ఆమోదం

తమిళనాడు శాసనమండలిచే

మద్రాసు, ఆగస్టు 24

తమిళనాడులో మద్యపాన నిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టే బిల్లుకు శాసన మండలి ఆమోదించింది.

ఈ బిల్లును నిన్న శాసన సభ ఆమోదించింది.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. జె. పాండియన్ సమాధానం చెబుతూ తమ్మిన్ని అనుకూలం చేయటకు ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొంటుందని తెలిపారు.

భారతదేశానికి టిబెట్‌లో చైనా మరో అణు కేంద్రం

మాస్కో, ఆగస్టు 23

టిబెట్ మధ్య ప్రాంతంలో చైనా మరో అణుకేంద్రాన్ని నిర్మిస్తోందని ఎ. పి. ఎన్. వార్తాసంస్థ తెలుపుతోంది

చైనీక నిపుణుల అభిప్రాయాలను ఉటంకిస్తూ సోవియట్ వ్యాఖ్యాత నికోలస్, చైనాకు యిప్పటికే 200 అణు, హైడ్రోజన్ బాంబులు ప్రయోగానికి సిద్ధంగా వున్నాయనీ, వాటిని తీసుకుపోయే వాహనాలు, బహిరంగ ప్రాంతాల్లోను, హిమాలయ పర్వత గుహల్లోను తదితర పర్వత తురియలపైనా నిలిపి వుంచబడ్డాయనీ పేర్కొన్నారు.

వీటికితోడు చైనాకు 70 దాకా జహాంచెల మధ్యతరహా, లాంగ్ రేంజ్ రాకెట్లు, 50 నుండి 100 దాకా షార్టురేంజ్ రాకెట్లూ వున్నాయని అయన అన్నారు.

ఈ ఆయుధాలన్నీ తమవద్దవున్న కారణంగా, భారత, నేపాల్, బర్మా, లావోస్, కాంబోడియా, వియత్నామ్ తదితర దేశాలకు చెందిన సగం కేంద్రాలపై చైనా దెబ్బతీసే స్థితిలోవుందని సోవియట్ అన్నారు.

ఇప్పుడు టిబెట్‌లో నిర్మించబడే యీ కొత్త అణుకేంద్రంద్వారా పై దేశాలపై చైనా దాడిప్రమాదం విశేషంగా పెరిగిందనికూడా అయన అభిప్రాయపడుతున్నారు.

చైనావారి అణుపరీక్ష వేదికలు 1975 లో ప్రయోగానికి సంసిద్ధం చెయ్యబడతాయనీ, మూడు మెగాటన్నుల శక్తిగల బాంబు కలిగిన యీ వేదికలు 5000 కిలోమీటర్ల దాకా పయనించగలవని పైనిక నిపుణులు తెలుపుతున్నారు.

రూ. 10 కోట్ల మద్యం నిల్వలు

తమిళనాడులో

మద్రాసు, ఆగస్టు 23

సెప్టెంబరు 1 నుండి తిరిగిమద్యనిషేధం అమల్లోకి రానున్న తమిళనాడులో ఆనాటికి రూ. 8 నుండి 10 కోటి రూపాయల మేరకు విలువగల వివిధ రకాల మద్యం నిల్వలుంటాయని మద్య వర్తకసంఘం ప్రతినిధి నేడు వెల్లడించారు.

ఈ నిల్వలన్నీ దాదాపు 800 నుండి వర్తకులు తైవెన్నులు ఈనెల 31 లోగా రద్దవుతాయి. ఈ నిల్వల్లో అధికభాగం బొంగ వ్యాపారం చేయబడవచ్చునన్న అందోళన అయన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు 366 స్కాలర్‌షిప్‌లు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

హిందీలో మెట్రిక్ పైతరగతులు చదివే హిందీయేతరరాష్ట్రాలవిద్యార్థులకు 1974-75లో 1800 స్కాలర్ షిప్ లు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

వాటిలో 366 స్కాలర్ షిప్‌లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు.

కరువు ప్రాంతంగా విశాఖజిల్లా

జిల్లాపరిషత్ డిమాండ్

విశాఖపట్టణం, ఆగస్టు 24

విశాఖజిల్లాను కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా పరిషత్ ఒక్కగీరంగా తీర్మానించింది.

విశాఖపట్టణం జిల్లాలో పరువుగా గత నాలుగేళ్ళ నుండి వర్షాలు పడలేదనీ, జిల్లా అంతటా 8 నెలల రేషనింగ్ ప్రకటించి సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని తీర్మానం కోరింది.

జిల్లాలో కరువు పరిస్థితి అత్యంతఅందోళనకరంగా వున్నదని సదేక్కడ కలెక్టర్ శ్రీ జయభారతరెడ్డి ప్రకటించారు

హరిజనులపై భూస్వాములదాడి

మహిళల శిగతరిగి అవమాన పరచిన దారుణ సంఘటన

కడప, ఆగస్టు 24

కడప జిల్లా రాయచోటి తాలూకా ఇడుపులపాయ గ్రామానికి చెందిన హిందూ కులస్తులైన భూస్వాములు, వారి అనుచరులు 70 మంది నలుగురు హరిజన వ్యవసాయ కార్మికులను తీవ్రంగా కొట్టి, అవమానాలపాలు చేసిన దారుణ ఉదంతం నేడు తెలియవచ్చింది.

ఈ నెల 20 వ తేదీన ఈ ఘటన జరిగింది.

హరిజన వ్యవసాయ కార్మికులు శ్రీ బండెం లక్ష్మయ్య, అయన భార్య శ్రీమతి సుజనమ్మ, శ్రీ తుమ్మల నారాయణ, అయన భార్య శ్రీమతి గంగమ్మలను భూస్వాములు కర్రలతోనూ, చెప్పులతోనూ కొట్టి దాడుణంగాహింసించారు.

ఇతర రైతులు నాలుగురూపాయల కూలీ రేటు యిస్తుండగా ఈభూస్వాములు మూడు రూపాయలే యిస్తామన్నారు. అయితే మూడు రూపాయలు తీసుకోవేందుకు పై నలుగురు వ్యవసాయ కార్మికులు తిరస్కరించారు. దానితో భూస్వాములు పై వారుకాలికి పాల్పడ్డారు.

అంతేకాక భూస్వాములు పై యిద్దరు హరిజన మహిళల శిగతరిగి అవమానం పాలు చేశారు.

ఈ సంఘటనకు సంబంధించి 14 మందిపై శత్రుకాయపేట పోలీసుస్టేషన్‌లో ఏర్పాడు చేయబడింది. మరుసటిరోజు శ్యాంసుందర్ శత్రుకాయపేటకు వచ్చిన డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఇడుపులపాయ గ్రామానికెళ్ళారు. అయన ఉత్తర్వుపై 14 మందిని అరెస్టు చేశారు.

ఈ దాడికి పుల్లయ్య, అయన కుమారుడు ప్రభాకర్, పోతిరెడ్డి, తండ్రాయుడు పోతిరెడ్డి నారాయణలు నాయకత్వం వహించారు. భూస్వాములు తిరిగి ఇబ్బందులకు దాడులకు పాల్పడవచ్చునని హరిజనులు భయపడుతున్నారు.

జిల్లా వ్యవసాయ కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. రామరెడ్డి ఒక ప్రకటన చేస్తూ ఈ దాడికి కారకులైన వారిని తీవ్రంగా శిక్షించాలని తీవ్రమైన చర్యలను డిమాండ్ చేశారు.

భూస్వాములకు శిక్షలు

కడప జిల్లాలో

కడప, ఆగస్టు 25

గత సంవత్సరం కడపజిలా గొంది వల్లె హరిజనవాడను మొత్తంగా దగ్ధంచేసిన కేసులో 12 మంది భూస్వాములకు జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ రంగన్న ఈనెల 23 న శిక్షలు విధించారు. 11 మందికి మూడేళ్ళు, మరో ముద్దాయికి సంవత్సరంపాటు శిక్ష విధించారు.

అదేకేసులో మరో 12 మంది ముద్దాయిలను నిర్దోషులుగా విడిచి పుచ్చారు. శిక్షలు విధించిన వారిని అరెస్టే బెయిల్ పై విడుదల చేశారు. (పి. పి.)

ఉపాధి పథకాల్లో పాలు

రాజ్యసభలో మంత్రి అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

నాల్గవ ప్రణాళికలో చేపట్టిన ఉపాధి కార్యక్రమాల అమలులో జరిగిన లోపాలను గురించి ఆడిటర్ జనరల్ సూచనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నదని, ఆ లోపాలను సరిదిద్దుటకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని నేడు రాజ్యసభలో ప్రణాళిక స్టేట్‌మంత్రి శ్రీ మోహన్ ధారియా తెలియచేశారు

ఈ పథకం విషయమై పరిశీలనగా 170 కోట్లు వ్యయమయ్యాయని ప్రవేశపెట్టబడిన పాలసీని తీర్మానానికి సమాధానం చెబుతూ వివిధ ఉపాధివనరులను క్రమబద్ధం చేసి ప్రాంతాలవారి అభివృద్ధి కార్యక్రమాలతో సమన్వయ పరచడం జరిగిందని చెప్పారు.

ఆ పాటుగు కార్యక్రమాలు: గ్రామీణ ఉపాధి మరియు కార్యక్రమం, విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కార్యక్రమం, ప్రత్యేక ఉపాధి కార్యక్రమం, 10 లక్షల మందికి ఉపాధి కల్పన కార్యక్రమం వారిని ప్రణాళికలో చేపట్టడం జరిగిందని అయన చెప్పారు.

ఈ పాటుగు కార్యక్రమాల వలన లభించిన పరిణామాలను గురించి మంత్రిచేసిన ప్రకటన పద్యులను సంతృప్తి పరచలేదు. ఈ కార్యక్రమాలపై పెట్టిన పొమ్ము వృథా అయ్యిందని దాదాపు పద్యులందరు ఏకాభిప్రాయంతో వున్నారు.

వారి అంతనా ప్రకారం దాదాపు 67 శాతం పొమ్ము కంట్రాక్టర్లు, ఇతరుల జేబులోకి పోయిందని, 33 శాతం మాత్రమే ఈ పథకాలు ఉద్దేశించబడిన వారికి దక్కిందని అభిప్రాయపడుతున్నారు.

కొన్ని ప్రదేశాల్లో ఎవరి ప్రారంభించక పోయినా యీ పథకంక్రింద డబ్బు తీసుకోవడం జరిగిందని, పంచాయతీ అధికారులు అందనాలు పరిగణనలోనికి తీసుకోవడం పద్దని శ్రీ మోహన్.డి. మాలవీయా మంత్రిని కోరారు.

ఈ పథకాల అమలుపై పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలని పద్యులు అన్నారు.

మురికిపూడిలో నాటికల పోటీలు

మురికిపూడి, ఆగస్టు 21

గుంటూరుజిల్లా మురికిపూడిలో నవంబరు రెండవవారంలో శాలివాహన ద్వితీయ వార్షికోత్సవాల సందర్భంగా చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాలలో నాటికల పోటీలు నిర్వహించబడ్డాయి

ఉత్తమ ప్రదర్శనకు రు. 800 నగదు, పర్మినెంటు షీల్డు, ఉత్తమ ద్వితీయ ప్రదర్శనకు రు. 200 నగదు, పర్మినెంటు షీల్డు, ఉత్తమ తృతీయ ప్రదర్శనకు రు. 100 నగదు, పర్మినెంటు షీల్డు, ఉత్తమ రచనకు రు. 100 నగదు, పర్మినెంటు షీల్డు ఉత్తమ దర్శకత్వానికి పర్మినెంటు షీల్డు, స్క్రిప్టులో పెక్టమాన ప్రతి నాటికకు రు. 50 న

శుక్రవారంనాడు విశాలాంధ్ర ప్రచురణాలయంవారి సంచార పుస్తక ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం జరిగినప్పటి దృశ్యం.

సాగర్ ప్రాజెక్టు పనిని వెంటనే ప్రారంభించాలి

ప్రకాశంజిల్లా కమ్యూనిస్టుపార్టి 2 వ మహాసభ తీర్మానం

ఒంగోలు, ఆగస్టు 24

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనిని తక్షణమే చేపట్టాలని అందుకవసరమైన రు. 80 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు పార్టీ ద్వితీయ మహాసభ తీర్మానించింది.

మహాసభ యీ నెల 16, 17, 18 తేదీలలో ఒంగోలు పట్టణంలో జరిగింది. శ్రీయుతులు నాతాని వెంకటస్వామి, టొనిగల అబ్రహాం, అవుల ఈశ్వరరెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

సాగర్ ప్రాజెక్టు పనిని సాధించుకునేందుకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని తీర్మానంలో కోరారు.

ఇతర తీర్మానాలు

అత్యవసర వస్తువుల అధిక ధరల భారంతో నలిగిపోతున్న సామాన్య ప్రజానీకం ఇబ్బందులను తగ్గించడానికి అన్ని అత్యవసర వస్తువుల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలని, అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రజానీకం రాష్ట్రవ్యాపితంగా ఉద్యమాలు నిర్వహించాలని మరో తీర్మానంలో కోరారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనం వెనుకబడిన ప్రాంతంలో రు. 4 నుండి 7 గాను, అభివృద్ధిచెందిన ప్రాంతంలో రు. 7 నుండి 10 గా నిర్ణయించారు.

రైతులకు తగినన్ని రుణాలు ఇచ్చి ధారసన్ని ఎరువులు సరఫరాచేసి వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి

పొగాకు ఎగుమతిని జాతీయంచేసి రైతులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలి.

కంభం చెరువును మరమ్మత్తుచేసి ఆయకట్టు రైతులకు అన్ని విధాలా సహాయపడాలి.

నిత్యం కరువుతో బాధపడుతున్న ప్రకాశంజిల్లాను పారిశ్రామికవంతం చేయాలి. జిల్లాలో నిరుద్యోగాన్ని నిర్మూలించాలి. శ్రీశైలంలో ఎరువుల ఫ్యాక్టరీ, నెల్లూరు, ఒంగోలులో సిగరెట్ ఫ్యాక్టరీ, మరికొన్ని లఘుపరిశ్రమలు స్థాపించాలి.

రైల్వేకార్మికులపై నమోదైన తప్పుడు ఉపసంహరించుకుని వారిని పనిలోకి చేర్చుకోవాలి.

చేనేత స్థంభన అర్డినెన్సును తక్షణమే రద్దుచేయాలి.

హరిజనులపై కొనసాగుతున్న దౌర్జన్యాలను అరికట్టి వారికి రక్షణ కల్పించాలి ఇళ్ళస్థలాలు, బంజర్లకు పట్టాలు ఇవ్వాలి.

సాగర్ ఆయకట్టులోని మొదటిదశలో వున్న బంజర్లపై ఆంక్షలను రద్దుచేసి పట్టాలివ్వాలి.

చేనేత పరిశ్రమను జాతీయంచేసి దరఖాస్తులు స్వీకరించాలి.

జిల్లాలో మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలి

తీర్మానాలకు ముందు అర్డర్ ఆఫ్ లెనిన్ గౌరవం పొందిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావును మహాసభ అభినందించింది.

మహాసభ ప్రారంభానికిముందు మద్దుకూరి చంద్రశేఖరరావు, చండ్ర రామలింగయ్య, బాల భాస్కరరావు, లేళ్ళసింగ్ స్వరంత్రత: బాలదండాయుధం, బూరాడ సీతారామయ్య, మల్లయ్యలింగం, తలపాని వెంకటరత్నం, నాగిరెడ్డి, ఓబులేశు, అంబోతుల నారాయణ, హరికృష్ణ కోనార్, ముజపర్ అహ్మద్ మృతికి మహాసభ సంతాపం ప్రకటించింది 67 మందితో జిల్లా నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు పెడవల్లి శ్రీరాములు, నల్లూరి అంజయ్య, మిడవల వెంకట సుబ్బయ్య, నాతాని వెంకటస్వామి, దోడపాటి లక్ష్మయ్య, కె. గురుస్వామిరెడ్డి, అవుల ఈశ్వరరెడ్డి, కె రాములు, కె. చౌదారెడ్డి, ఎస్. కాశిరెడ్డి, తుపాకుల బసవయ్య, ఆర్. చెంతయ్య, ఎం. శరభారెడ్డి, గొరినాథం, ఎస్. అలీప్, పి. ఎల్లయ్య.

మరొక సభ్యుని కోఆప్ట్ చేసుకోడానికి కార్యవర్గానికి అధికార మివ్వబడింది.

శ్రీ పెడవల్లి శ్రీరాములను జిల్లా సమితి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. (వి. వి.)

రాష్ట్రంలో చిన్న ఉక్కు కర్మాగారాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

రాష్ట్రంలో మూడు ప్రాంతాలలో చిన్న ఉక్కు కర్మాగారాలు పెట్టే విషయమై ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. జనిరెడ్డి నేడు కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవ్యాతోచర్చించారు.

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిపై శ్రీ మాలవ్యా సానుభూతితో వున్నట్లు తర్వాత శ్రీ రెడ్డి యు. ఎన్. బి. కి తెలిపారు. రాష్ట్రంలో కాస్టిక్ సోడా కర్మాగారాలు, గుంటూరు సమీపంలో క్రిమి సంహారక మందుల కర్మాగారం నెలకొల్పే ప్రతిపాదనపై శ్రీ రెడ్డి పెట్రోలియం, కెమికల్స్ మంత్రి డి. కె. బారువాను కూడా కలుసుకున్నారు.

పాక్ కాందిశీకుల తరలింపు సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 24

1971 సంక్షుణ్ణ కాలంలో రాజస్థాన్, గుజరాత్‌లకు వచ్చిన పాకిస్తాన్ కాందిశీకులను తమ స్వస్థలాలకు పంపే సమస్య వచ్చే నెలలో జరగనున్న భారత్-పాక్ అధికార స్థాయి చర్చలలో చర్చించబడవచ్చు.

పునరావాసశాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కార్ మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో యీ విషయం చెప్పారు. ఏమైనా యీ సమస్య అవసరమైన చర్యలకు కల్పించాల్సిన బాధ్యత పాకిస్తాన్‌దే. ఆ విధంగా చేసేందుకు సిమ్లా చర్చలలో భుట్టో అంగీకరించారని అన్నారు.

ఈ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ దాన్ని మానవతా సమస్యగా భారత్ భావిస్తున్నదన్నారు.

కాందిశీకులవల్ల సరిగా వ్యవహరించడం లేదన్న ఆరోపణలను అయన ఖండించారు. వారికి పునరావాసం కల్పించటానికి అన్ని రకాల ఎర్పాట్లు చేసినట్లు చెప్పారు.

రేడియో

మంగళవారం ఆగస్టు 27

శక 1896 భాద్రపద 5

విజయవాడ

357.1 మీ. (840 కిలో సైం.)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం, త్యాగరాజ దివ్యనామ కీర్తనలు, హనుమదష్టకం; 7.15 సంగీత క్షణ (స్టీయర్లకు); 7.30 భక్తి పిల్మ్ సంగీతం: సంపూర్ణ రామాయణం, సంతానం, పాండవ వనవాసం; 8.20 శిష్ట బ్రహ్మయ్య శాస్త్రి: వయొలిన్; 1.20 చిత్రరంగిణి: జయ గౌరవం, దేవుడమ్మ, విచిత్ర వివాహం; 2.10 ఉన్నత పాఠశాలకు: 7.45 యువవాణి: లలిత సంగీతం; 8.00 నాటిక (హైదరాబాద్): 8.33 ఈ రోజు పార్లమెంటులో; 9.45 జె. వి. యస్. రావు: హిందూస్థానీ సంగీతం, సీతకంఠ పైడి. అప్డేట్: తర్జుమా 10.45 ప్రసార సమాప్తి.

మీరు ఆదాయం పన్ను, సంపద పన్ను చెల్లించాల్సి ఉంటుందా?

అయితే మీ పన్ను రిటర్నులు పత్రాలు పంపారా?

లేకపోతే వడ్డీ క్రమేపీ పెరుగుతూ వస్తుంది. శిక్ష కూడా ఎక్కువవుతుంది. మీ మీద కేసు కూడా పెట్టవచ్చు.

అయినా మీ రిటర్నులు పత్రాలు పంపవలసిందని పన్ను అధికారుల నుంచి మీకు నోటీసు అందేలోగా,

స్వచ్ఛందంగా మీరు ఆ పని చేస్తూ, మీ పూర్తి ఆదాయం / నికర సంపద గురించి సంపూర్ణంగా ప్రకటించి నట్లయితే. శిక్షను తగ్గించమనీ/తొలగించమనీ మీరు కోరిన దానిని అనుకూలంగా పరిశీలించటం జరగవచ్చు - అందువలన కాలం మించిపోక ముందే త్వరపడండి.

పన్ను రిటర్నులు పత్రాలు పంపడమూ, పన్నులను చెల్లించడమూ దేశ పురోగమనానికీ, ద్రవ్యోల్బణాన్ని అణచివేసే ప్రయత్నానికీ దోహదం చేస్తాయి.

మీ దేశానికీ, స్వయంగా మీకూ అది శ్రేయోదాయకం

సలహా, సహాయాలకు మీ ఆదాయం పన్ను అంచనా అధికారినీ లేదా అతి దగ్గరలోని ప్రజా సంబంధాల అధికారినీ సంప్రదించండి,

జారీ చేసినవారు: డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (ఆర్. ఎన్. & పి. ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు),

మయూర్ భవన్, న్యూఢిల్లీ. davp 74/203

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరి

ఏజంట్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ అంతటా మరియు ఇతర రాష్ట్రములలో

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరి పథకం త్వరలో అఖిల భారత స్థాయిలో ప్రవేశపెట్టబడనున్నది. దానికి ఆకర్షణీయమైన బహుమతులు రొక్కరూపంలోను, వస్తురూపంలోను వున్నాయి బహుమతులు అసంఖ్యాకంగా వున్నాయి. బహుమతుల మొత్తంకూడా చాలా ఎక్కువ. ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి దేశం మొత్తంమీద అనేక విధాలుగా ప్రచారం జరుగుతుంది. ఇదంతా ప్రజాదరణ లభ్యంకావాలనే లక్ష్యంతో జరుపబడుతోంది.

బంపర్ అవరుతో మొదటి "డ్రా" దసరా రోజులలో జరుగుతుంది. బంపర్ బహుమతి ఐదు లక్షల రూపాయలు, బహుమతులన్నిటి మొత్తం రు. 16.80 లక్షలు. బహుమతుల సంఖ్య 18,584 టికెట్ వెల రు. 1-00.

టిక్కెట్ల అమ్మకానికి దేశమంతటా 20,000 కు పైగా ఏజంట్లను నియమించడం జరుగుతుంది. ఏజన్సీ అభ్యర్థులను పలుకుబడిగల వ్యక్తులనుంచి, సహకార సంఘాలు, పంచాయత్‌లు, పురపాలక సంఘాలు, గ్రామాధికార్లనుండి తీసుకుంటారు. విద్యావంతులైన నిరుద్యోగులకు, అంగవైకల్యం ఉన్నవారికి, ఆర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడిన కులాలకు చెందినవారికి ప్రాధాన్యత యివ్వబడును. నియామకం అయిన తర్వాత ప్రతి ఏజంటు స్టేట్ లాటరీ వారికి రు. 100-00 సెక్యూరిటీ డిపాజిట్ (వాపసు ఇవ్వబడును) చెల్లించాల్సివుంటుంది.

కమీషను 15% గాక, ఏజంట్లకు మంచి బోనసు ప్రోత్సాహక బహుమతులు కూడా లభిస్తాయి.

దరఖాస్తులను నిర్ణీత ఫారంలో పంపాలి. వాటిని టైపుచేసిగాని, చేతితో వ్రాసిగాని వెంటనే పంపాలి.

హైదరాబాద్, సికిందరాబాద్‌లలోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బయటఉండే వ్యక్తులు లేక సంస్థలు దరఖాస్తు ఫారాలను డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరి, భాగ్యలక్ష్మి, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సెక్రటేరియేట్, హైదరాబాద్ - 500004 చిరునామానుంచి 25 పైసల స్టాంపులంటించి స్వంత చిరునామా వ్రాసిన కవరును పంపుతూ పొందవచ్చును. దరఖాస్తులను డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీకి దాఖలుచేయాలి.

హైదరాబాద్/సికిందరాబాద్ నగరాలు మినహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు ఫారాలను కలెక్టర్లు, తహసీల్దార్లు లేక పంచాయతీ సమితులనుంచి 25 పైసల స్టాంపులంటించి స్వంత చిరునామా వ్రాసిన కవరును పంపుతూ పొందవచ్చును. దరఖాస్తులను తమ జిల్లాల కలెక్టర్లకు పంపాలి.

ASP/8/74

వివిధ తాలూకాలు, పట్టణాల

కమ్యూనిస్టుపార్టీ మహాసభలు

నందిగామ, ఆగస్టు 25

దొంగ విత్తుల వెలికితీత ఉద్యమాన్ని జయప్రదం చేయాల్సిందిగా, అధిక ధరలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిందిగా నందిగామతాలూకా కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు శ్రీ సి. కె. చంద్రప్పన్ పిలుపిచ్చారు.

4000 మంది హాజరైన బహిరంగసభలో శ్రీ చంద్రప్పన్ ప్రసంగిస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను విశదంగా వివరించారు. సభకు శ్రీ కొత్తారి వీరయ్య అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీవాసిరెడ్డి భాగభూషణరావు అంతర్జాతీయ పరిస్థితిని వివరించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. వి. ఆర్. అంజనేయశాస్త్రి శ్రీ కొల్లి నాగేశ్వరరావుకూడా ప్రసంగించారు. శ్రీ ఎన్. నాగేశ్వరరావు మహాసభ విశేషాలు వివరించారు.

మహాసభ యీనెల 17వ తేదీ సాయంత్రం శ్రీ అంజనేయశాస్త్రి అరుణ పతాకాన్ని ఆవిష్కరించటంతో ప్రారంభమైంది. శ్రీయుతులు వట్టికొండ నాగేశ్వరరావు, వల్లమోతు అప్పలస్వామి, జల్లి ఏసోబు, షేక్ బడేసాహెబ్, పామినేని విశ్వనాథం అధ్యక్షవర్గంగా, శ్రీయుతులు ఎన్. నాగేశ్వరరావు, ఎం ఎస్. ఆర్. ఆచారి, పామినేని రామారావు, దాసరి అంకమరావు, పెన్నా రాధాకృష్ణమూర్తి, ఎల్లెం సూర్యనారాయణ, చుండూరి వెంకట్రావు, కుంటుముక్కల వెంకటేశ్వరరావు, కొరాడు వీరయ్య సాధ్యవంతంగాను వ్యవహరించారు.

ఇటీవల మృతి చెందిన మాలెంపాటి బాలభాస్కరరావు, చండ్ర రామలింగయ్య, మద్దుకూరి చంద్రశేఖరరావు: ఎలూరి సత్యనారాయణలకు ముందుగా మహాసభ తోహర్లర్పించింది.

మహాసభలో జిలా నాయకులు శ్రీయుతులు అంజనేయశాస్త్రి, కొల్లి నాగేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ పామినేని రామారావు ప్రవేశపెట్టిన కార్యదర్శివివేదికను తర్వాత అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ సూర్యదేవర నాగేశ్వరరావు కార్యదర్శిగా, శ్రీయుతులు జల్లి ఏసోబు ఎం. ఎస్ ఆర్. ఆచారి సహాయ కార్యదర్శులుగా మరో 8 గురితో నూతన కార్యవర్గాన్ని 29 మందితో సమితిని మహాసభ ఎన్నుకున్నది.

నాగార్జునసాగర్ కాలువలను వెంటనే నందిగామ తాలూకా వరకూ త్రవ్వించాలనీ, పల్లగిరి వద్ద ముగడుపై బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలనీ, పొగాకు వంటకు కేంద్రమైన నందిగామ తాలూకాలో ఒక సిగరెట్ ఫ్యాక్టరీ వెంకొల్పాలనీ, లెవెలు బోర్డు వాటిద్వారా లెవెలుకొనుగోలు ఏర్పాటు చేయాలని మహాసభ తీర్మానాలను ఆమోదించింది.

ప్రదర్శన

బహిరంగసభకు ముందు 1500 మందితో ప్రదర్శన జరిగింది. డిప్పులు, వాద్యాలతో వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. అధిక ధరలు తగ్గించాలని, దొంగ విత్తులు వెలికితీయాలని నినాదాలు చేశారు.

మార్కాపురం తాలూకా

మార్కాపురంతాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ జూలై 27, 28 తేదీలలో మార్కాపురంలో జరిగింది.

తాలూకా అంతటినుండి 200 మంది ప్రతినిధులు వచ్చారు.

శ్రీయుతులు టి. దిబ్బారెడ్డి, పి. సుబ్బారావు, గుంటూరు బాలాజీసింగ్ అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

సభా కార్యక్రమానికి ముందు బాలభాస్కరరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు తదితర నాయకుల మృతికి సంతాపం ప్రకటించారు.

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి రాజకీయ రిపోర్టు యిచ్చారు. శ్రీ లక్ష్మీరెడ్డి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు.

17 మందితో వచ్చిన కమ్యూనిస్టు సమితి 7 గురితో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. కార్యదర్శిగా శ్రీ లక్ష్మీరెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ సలాంబాన్, ట్రెజరరుగా శ్రీ కొమ్మన్న ఎన్నుకోబడినారు.

చేనత స్థంభనకు దారితీసే ఆర్డినెన్సు ఉపసంహరించుకోవాలని, శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా రూపొందించి రాయలసీమకు నీళ్ళు మళ్ళించి కరువును నివారించాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

ఆదోని పట్టణం

కర్నూలుజిల్లా ఆదోని పట్టణ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఆగస్టు 10, 11 తేదీల్లో జరిగింది. అధ్యక్షవర్గంగా శ్రీయుతులు కె. లింగన్న, దేవసింగ్, శ్రీమతి జాన్‌కమ్మ వ్యవహరించారు. ప్రారంభంలో మద్దుకూరి చంద్రశేఖరరావు, పంజం నరసింహారెడ్డి, నాగిరెడ్డి ఓబులేశుల మరణానికి 'సంతాపం' వెలిబుచ్చుతూ రెండు నిముషాలు మౌనం పాటించారు

మహాసభకు 400 మంది హాజరయ్యారు. రాష్ట్రపార్టీ నాయకులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి రాజకీయ రిపోర్టిచ్చారు. శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి కార్యదర్శి నివేదిక చదివారు. చర్చలు జరిగాయి. పట్టణపార్టీ సమితి 33 మందితో, కార్యవర్గం 9 మందితోనూ. కార్యదర్శిగా శ్రీ యన్. రామచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శులుగా శ్రీ కె. లింగన్న, శ్రీ సి. కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి పార్టీవిధి కోసం పిలుపివ్వగా అక్కడి కక్కడే కార్మికులనుండి రు 123.03 లు, పట్టణ సమితి నుండి రు. 216.00 లు, వసూలయ్యాయి.

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి మాటాడుతూ చేనత స్థంభన విధానానికి దారితీసే ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలని, శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా మార్చి రాయలసీమకు నీళ్ళు మళ్ళించాలని కోరుతూ తీర్మానించారు.

తండుకూరు తాలూకా

రామనవల్లి హరిజనవాడపై దాడిజరిపిన భూస్వాములను కఠినంగా శిక్షించాలని ప్రకాశంజిల్లా తండుకూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 3 వ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మహాసభ యీ నెల 2, 3 తేదీలలో శింగరబోట్లపాలెంలో జరిగింది.

తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ ఎనిమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

సభా ప్రారంభంలో మాలెంపాటి బాలభాస్కరరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు తదితర నాయకుల మృతికి సంతాపం ప్రకటించారు.

శ్రీయుతులు దివి శంకరయ్య, ఎం. సి. వెంకటేశ్వర్లు మహాసభకు అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పెడవల్లి శ్రీ రాములు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నాతాని వెంకటస్వామి, శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి అంతర్జాతీయ జాతీయ పరిస్థితులపై మాట్లాడారు.

తర్వాత శ్రీ కె. రాములు కార్యదర్శి నివేదికను వివరించారు.

27 మందితో తాలూకా నూతన సమితి, 9 మందితో కార్యవర్గం ఎన్నుకోబడ్డాయి. మరో యిద్దరిని కోఆప్ట్ చేసుకోటానికి సమితికి అధికార మివ్వబడింది.

శ్రీ కె. పవడారెడ్డి కార్యదర్శిగా, శ్రీయుతులు కె. రాములు, దానం కొట్టింగం సహాయ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

2 వ తేదీ రాత్రి శ్రీ కె. హరిచంద్రారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభానంతరం రామచంద్రాపురం ప్రజానాట్య మండలి సాంస్కృతిక ప్రదర్శన లిచ్చింది.

నాగార్జునసాగరు నీరు కందుకూరు తాలూకాకు వస్తే చేయాలని, అందుకు పత్యరత్యలు ప్రభుత్వం చేపట్టాలని, అక్రమ పట్టాలు రద్దుచేసి అన్నిరకాల బంజరు భూములను వ్యవసాయకార్మికులకు, యితర పేదలకు పంచాలని, కందుకూరు తాలూకాలో వెనుకబడ్డ నడమర ప్రాంతానికి వెంటనే కరెంటు వస్తే చేయాలని, పాకల వ్యవసాయ కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సింగరాయకొండలో సిగరెట్టు ఫ్యాక్టరీ నిర్మించాలని రైతులకు వెంటనే ఎరువుల కార్డులు వస్తే చేసి సకాలములో ఎరువులు దాటవంత అందించాలని, సముద్ర తీర ప్రాంతంలోని బంగాళాఖాత కార్మికులకు ఎరువులు, దోరువులు త్రవ్వించుకొనుటకు రుణ సహాయం చేయాలని, నక్సలైట్ల పేరుతో జైళ్ళలోవున్న డిటెన్యూలందరిని వెంటనే విచారించి విడుదల చేయాలని తీర్మానాలు చేయబడ్డాయి.

అద్దంకి తాలూకా

నాగార్జునసాగర్ నీరు సమీపపొడు, యద్దనపూడి, అన్నంగి మేజర్ కెనాల్స్ క్రిందవున్న గ్రామాలన్నింటికీ యివ్వాలని కోరుతూ అద్దంకి తాలూకా కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ మహాసభ తీర్మానించింది.

మహాసభ యీ నెల 10, 11 తేదీలలో మేదరమెట్లలో జరిగింది. శ్రీయుతులు ఇల్లూరి అంజిరెడ్డి, జి. సీతారామయ్యలతో అధ్యక్షవర్గం, శ్రీయుతులు పిన్నక యల్లయ్య, వై. వి. శంకరరావు, బలరామిరెడ్డిలతో సారథ్య సంఘం, శ్రీ ఏ. ఎస్. కాంతారావు, శ్రీ వెంకట నారాయణతో అర్హతల కమిటి ఎన్నుకోబడ్డాయి. ముందుగా మద్దుకూరి చంద్రశేఖరరావు, మాలెంపాటి బాలభాస్కరరావు తదితరుల మృతికి సంతాపం తెలిపారు.

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు శ్రీ నాతాని వెంకటస్వామి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై రిపోర్టిచ్చారు.

శ్రీ పిన్నక యల్లయ్య ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికను తర్వాత ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం 17 మందితో నూతనసమితి, ఏడుగురితో కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ పిన్నక యల్లయ్య కార్యదర్శిగా, శ్రీ వై. వి. శంకరరావు సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుకు 'ఆర్డరీ ఆఫ్ లెనిన్' యిచ్చినందుకు సోవియట్ యూనియన్‌కు మహాసభ అభినందనలు తెలిపింది.

రైతులకు తగినంతగా ఎరువులు సత్రమంగా అందించాలనికోరుతూ, గిరిజనులపై భూస్వాముల దాడులను విరసిస్తూ, ఇంకా ఆయకట్టు రైతుల సమస్యలపై తీర్మానాలు చేశారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామకోటారావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No. 1138/57.